ప్రజాశక్తి

మంగళవారం 13 డిసెంబరు 2022 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా



తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, సుబ్రహ్మణ్యం, రాజేష్, జయరావు తదితరులు

తుపాను బాధిత రైతులను ఆదుకోవాలి

సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

తుపానుకు తడిచి రంగు మారి, మొలకెత్తిన ధాన్యాన్ని నిబంధనలను సడలించి పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలని సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గూడూరు మండలంలో సోమవారం సిపిఎం బృందం పర్యటించి తుపానుకు నష్టపోయిన పంటలను పరిశీలించింది. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ వారం రోజులుగా మాండూస్ తుపానుతో జిల్లాలోని సముద్రతీర ప్రాంతాల్లోని పంటలకు తీవ్రనష్టం వాటిల్లిందన్నారు. కోసిన వరి పనలు నీటిలో మునిగాయన్నారు. యంత్రాలతో కోసిన ధాన్యం రోడ్లపై రాశు లుగా పోసి ఉందన్నారు. యంత్రాలతో కోసిన ధాన్యాన్ని ఆరబెట్టి మిల్లులకు తేవాలని అధికారులు సూచించడం, రెండు రోజులపాటు ఆన్‌లైన్ సేవలు నిలిచిపోవడంతో రైతులు సకాలంలో అమ్ముకోలేక ఎక్కువగా నష్టపోయారన్నారు. ధాన్యం రాశుల కిందకు నీరు చేరి మొలకెత్తాయన్నారు. తుపానుకు దెబ్బతిన్న ధాన్యం మొత్తాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు. ఆర్‌బికెల్లో నిర్ధారించిన తేమశాతాన్ని మిల్లర్లు ఆమోదించాలని, అవసరమైననిన గోనె (మిగతా 6లో)

రైతన్నకు దిక్కెవరు?

- పెరుగుతున్న పంట నష్టం
- పనలపై ఉంటే వర్తించని బీమా
- ఎకరాకు రూ.15 వేలు వరకు నష్టం

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

మాండస్ తుపాను ప్రభావంతో ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షాలతో పంట నష్టం మరింతగా పెరిగింది. కోతలు పూర్తి చేసి పనలపై ఉన్న పొలాల్లో యంత్రాలతో నూర్చి రాసులు పోసిన ధాన్యానికి ఎక్కువగా నష్టం వాటిల్లింది. మూడు రోజులుగా నీటిలో నానడంతో వరి కంకులు మొలకలొచ్చాయి. గాలులకు నేలవాలిన వరికి సైతం కొంత మేర నష్టం జరిగింది. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం కోతలు పూర్తయిన (పోస్టు హార్వెస్టింగ్) పంటకు బీమా వర్తించదు. ఈనేపథ్యంలో నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం ఏ విధమైన చర్యలు తీసుకుంటుందో చూడాలి.

కృష్ణాజిల్లాలోని 14 మండలాల పరిధిలోని 173 గ్రామాల్లో 22,594 ఎకరాల్లోని వరి పంటకు నష్టం వాటిలినట్లు వ్యవసాయశాఖ సోమవారం తాజాగా అంచనా వేసింది. సోమవారం కాస్త వర్షాలు తెరిపి ఇవ్వడంతో రైతులు తమ పంటను రక్షించుకుని ప్రయత్నాలు ప్రారంభించారు. వర్షానికి నీట మునిగిన పనలను సంరక్షించుకునేందుకు పొలాల్లో నిలిచిన నీటిని బయటకు పంపుతున్నారు. కూలీలతో పొలాల్లో జేళ్లు (చిన్న



యంత్రాలతో నూర్చిన ధాన్యపు రాసుల్లో మొలకలు

బోదెలు) తీయిస్తున్నారు. ఇందుకుగాను ఎకరానికి వెయ్యి రూపాయలకుపైగా అదనంగా ఖర్చవుతోంది. మూడు రోజులకుపైగా నీటిలో నానడంతో ఇప్పటికే వరి కంకులు మొలకలొస్తున్నాయి. అంతేగాక ఆరబెట్టే అవకాశం లేకపోవడంతో యంత్రాలతో నూర్చి రాసులు పోసిన ధాన్యం కూడా (మిగతా 6లో)



పౌరసరఫరాలశాఖ కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న కౌలు రైతు, రైతు సంఘాల నేతలు లక్ష్మణస్వామి, శ్రీనివాసరావు, సైదులు, శివసాంబిరెడ్డి, నాగేశ్వరరావు, శివనాగేంద్రం, నాగమల్లేశ్వరరావు

దెబ్బతిన్న ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

పౌరసరఫరాలశాఖ కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నాలో కౌలు రైతు, రైతు సంఘాల నేతల డిమాండ్

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి, పెనమలూరు

తుపాను వర్షాలకు తడిచి రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైతుల నుంచి మిల్లులకు రవాణా చేయాలని ఏపీ కౌలు రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి టి.వి.లక్ష్మణస్వామి డిమాండ్ చేశారు. ధాన్యం అమ్మకాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎపి రైతు సంఘం, ఎపి కౌలు రైతు సంఘం ఆధ్వర్యాన కృష్ణాజిల్లా పెనమలూరు మండలం అశోక్‌నగర్‌లోని ఎపి ఆహార కమిషనర్ రాష్ట్ర కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం పౌర సరఫరాలశాఖ జనరల్ మేనేజర్ శిరీషకు వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా లక్ష్మణస్వామి మాట్లాడుతూ నష్టపోయిన రైతులకు రెండో పంటసాగుకు అవసరమైన మినుము, పెసర విత్తనాలను ఉచితంగా ఇవ్వాలన్నారు. ఈ క్రాప్‌ను సడలించి కౌలు రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. రైతులను రైస్ మిల్లర్ల (మిగతా 6లో)

టీచర్ల బదిలీ ప్రక్రియ ప్రారంభం

- ఖాళీ పోస్టుల వివరాల సేకరణ
- ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన వివరాలు
- ఉపాధ్యాయుల్లో గందరగోళం

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

బదిలీలకు సంబంధించి అసంబద్ధమైన ఉత్తర్వులివ్వడం ఉపాధ్యాయవర్గాలను ఆందోళనకు గురిచేస్తోంది. ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికగా బదిలీలకు బుధవారం నుంచి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంది. బదిలీ ఉత్తర్వుల్లో పలు అంశాలపై స్పష్టత లేకపోవడంతో ఉపాధ్యాయుల్లో గందరగోళం నెలకొంది.

బదిలీల ప్రక్రియలో భాగంగా రేషలైజేషన్(హేతుబద్దీకరణ)కు విద్యాశాఖ కసరత్తు మొదలెట్టింది. ఖాళీ పోస్టుల వివరాలను సేకకరిస్తోంది. ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఎస్‌జిటిలు, స్కూల్ అసిస్టెంట్లు, హెచ్‌ఎంలు, లాంగ్వేజి పండిట్లు, పిఇటిలు అందరూ కలిసి రూ.10,563 మంది పనిచేస్తున్నారు. 2021లో ఎస్‌జిటిలను 98ని మందికి స్కూల్ అసిస్టెంట్లుగా ప్రమోషన్ ఇచ్చారు. 2022లో 187 మంది ఉపాధ్యాయుల నుంచి ప్రమోషన్‌కు అనుమతి తీసుకున్నారు. 2021లో తాత్కాలిక స్థానాల్లో ప్రమోషన్ పొంది బదిలీపై వెళ్లిన వారిని సైతం ఈ బదిలీల్లో మార్పు చేస్తున్నారు. 2021లో ప్రమోషన్ పొందిన వారంతా వెసులుబాటు ఇవ్వాలని కోరుతున్నారు. కొందరు ఉపాధ్యాయులు న్యాయస్థానాన్ని ఆశ్రయించేందుకు సన్నాహాలు మొదలెట్టారు. పాఠశాలల్లో పోస్టు పోయినప్పుడు రేషనలైజేషన్లో ఐదు పాయింట్లు ఉపాధ్యాయులకు ఇచ్చేవారు. పాఠశాల విలీనం కారణంగా పోస్టుపోయిన (మిగతా 6లో)



బదిలీల జిఒలో అసంబద్ధాలను సవరించాలి : యుటిఎఫ్

విజయవాడ అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉపాధ్యాయుల బదిలీల కోసం విడుదల చేసిన జీవో నెంబర్ 187లో అసంబద్ధాలను సవరించాలని యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, ఏ.సుందరయ్య, కృష్ణాజిల్లా కార్యదర్శి జె.లెనిన్‌బాబు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వీటిలో రేషనలైజేషన్‌కు గురైన ప్రతి ఉపాధ్యాయుడికి, ఉన్నత పాఠశాలలో రేషనలైజేషన్ ద్వారా సర్దుబాటు చేస్తున్న ప్రధానోపాధ్యాయులు, పిఇటిలకు స్పెషల్ పాయింట్లు ఇవ్వాలని, 98లోపు రోల్ ఉన్న యూపి స్కూల్లో రోల్‌తో సంబంధం లేకుండా క్లాస్‌కు ఒక టీచర్‌ను ఇవ్వాలని కోరారు. 2021లో ప్రమోషన్లు పొంది రెండేళ్లలోపు రిటైరయ్యే వారికి మినహాయింపు ఇవ్వాలని, ఖాళీలను బ్లాక్ చేయకుండా అన్ని పోస్టులను బదిలీల్లో చూపాలని వారు డిమాండ్ చేశారు. గుర్తింపు పొందిన సంఘాల జిల్లా నాయకులకు ఉత్తర్వులో పాయింట్లు తొలగించారని, రేషనలైజేషన్లోని ఉపాధ్యాయుల్లో కొన్ని కేటరీ వారికే పాయింట్లు కేటాయించారని పేర్కొన్నారు.



బాధిత రైతులతో కలిసి కలెక్టర్ డిల్లీరావుకు వినతిపత్రం అందజేస్తున్న నేతలు గువ్వల సీతారామిరెడ్డి, చనుమోలు సైదులు, డివి కృష్ణ, కోట కళ్యాణ్ తదితరులు

నష్టపరిహారం ఇప్పించండి

- నకిలీ మిర్చి విత్తన బాధితులతో కలిసి కలెక్టర్‌కు కౌలు రైతు సంఘం వినతి

ప్రజాశక్తి - విజయవాడ : ఎన్‌టిఆర్ జిల్లా గంపలగూడెం మండలం పెనుగొలను శివారు జింకలపాలెంనకు చెందిన రైతులు వేసిన మిర్చి పంటను పరిశీలించి వారికి తగిన నష్టపరిహారం ఇప్పించాలని కలెక్టర్ ఎస్.డిల్లీరావుకు ఎపి కౌలు రైతు సంఘం విజ్ఞప్తి చేసింది. విజయవాడలోని కలెక్టరేట్లో సోమవారం జరిగిన 'స్పందన' కార్యక్రమంలో బాధిత రైతులను కలుపుకొని కౌలు రైతు సంఘం నేతలు వినతిపత్రం సమర్పించారు. నకిలీ విత్తనాలతో ఎదుగుదల లేకుండాపోయిన మిర్చి మొక్కలను తీసుకొచ్చి ప్రదర్శించారు. ఈసందర్భంగా సంఘం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు మాట్లాడుతూ జింకలపాలెంనకు చెందిన రైతులు వి.ఫీల్డ్ గోల్డ్ 504 రకం మిర్చి విత్తనాలను మండల కేంద్రమైన నందిగామలోని రైతు నేస్తం విత్తనాల షాపులో సుమారు 4,600 కిలోల విత్తనాలను కొనుగోలుచేసి 60 ఎకరాల్లో సాగు చేశారని వివరించారు. గత ఆగస్టులో మిర్చి వేశారని, కానీ పైరు నాటిన దగ్గర నుంచి ఎదుగదల లేదన్నారు. కల్తీ విత్తనాలు కావడంతో ఎదుగుదల లేకపోవడంతోపాటు (మిగతా 6లో)

జిల్లా మహాసభను జయప్రదం చేయండి : సిఐటియు

ప్రజాశక్తి-కంచికచర్ల: ఈ నెల 15, 16 తేదీల్లో విజయవాడలో జరిగే సిఐటియు జిల్లా మహాసభను జయప్రదం చేయాలని సిఐటియు కంచికచర్ల మండల అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్ పుల్లమ్మ, బి.భూషణం, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు ఎస్కే కాసిం సోమవారం ఒక ప్రకటనలో కోరారు. మహాసభ ప్రారంభం సందర్భంగా 15వ తేదీన ఉదయం పది గంటలకు విజయవాడ పంజా సెంటర్ నుంచి ప్రదర్శన, జెండా చెట్టు సెంటర్లో సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ కె.ఎస్ లక్ష్మణరావు, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నరసింగరావు హాజరవుతున్నారని పేర్కొన్నారు. కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొని మహాసభను జయప్రదం చేయాలని కోరారు. **ప్రజాశక్తి-తిరువూరు:** సిఐటియు తిరువూరు మండల కమిటీ ఆధ్వర్యంలో తిరువూరు పట్టణంలో ముఠా కార్మికులతో సోమవారం జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించారు. ఈ నెల 15వ తేదీన విజయవాడలో



కార్మికులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ సత్యబాబు

జరగనున్న సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని జిల్లా అధ్య క్షులు అగ్నిపర్తి వెంకటేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఆకుల రవి, మండల అధ్యక్ష, కార్యదర్శులు మరకాల ఇశ్రాయేలు, బలగాని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు **ప్రజాశక్తి-విజయవాడ అర్బన్ :** ఈనెల 15, 16 తేదీల్లో విజయవాడలో జరిగే సిఐటియు ఎన్టీఆర్ జిల్లా 11వ మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం బెంజ్‌సర్కిల్ బిల్డింగ్ కార్మికుల అడ్డాలో ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి బి బెనర్జీ, నాయకులు దుర్గారావు, వెంకన్న, రామకష్ణ, వీరయ్య తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-వన్‌టౌన్:** సిఐటియు ఎన్టీఆర్ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని సిఐటియు యూనియన్ పశ్చిమ సిటీ నగర ఉపాధ్యక్షులు, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు కార్మికులకు పిలుపునిచ్చారు. విజయవాడ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ 50వ డివిజన్ కార్మికుల మీటింగ్ సోమవారం గొల్లపాలెం గట్టు వద్ద జరిగింది. సత్యబాబు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలు తిలోదకాలు ఇస్తున్నాయని తెలిపారు. ప్రజల ఆరోగ్యాల రక్షణలో ప్రథమ పాత్ర నిర్వహించే పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయకుండా మోసగిస్తున్నాయని అన్నారు.

త్వరలో రాష్ట్రమంతా అన్న క్యాంటీన్లు : ఉమా

ప్రజాశక్తి-మైలవరం: టిడిపి ఆవిర్భావం నుంచి నేటి వరకు పేదవాడి ఆకలి తీర్చాలన్నదే ప్రధాన ఆకాంక్ష అని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. మైలవరంలో అన్నా క్యాంటీన్ పున:ప్రారంభించి 150 రోజులైన సందర్భంగా సోమవారం కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చేందుకు టీడీపీ పెడుతున్న అన్న క్యాంటీన్‌లను ఆపే ప్రయత్నం ప్రభుత్వం మానుకోవాలన్నారు. త్వరలోనే రాష్ట్రమంతా అన్న క్యాంటీన్‌లను తిరిగి ప్రారంభిస్తామని చెప్పారు.

గ్రామాల్లో అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలి : మొండితోక

ప్రజాశక్తి-కంచికచర్ల: గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు ఖర్చు చేసేందుకు ముందుగానే ప్రణాళిలు సిద్ధం చేసుకోవాలని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు అన్నారు. పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, సిబ్బందికి రెండు రోజుల పాటు నిర్వహించనున్న గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక శిక్షణా తరగతులు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023-24 సంవత్సరానికి గ్రామ పంచాయతీ స్థాయిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నుండి వచ్చే నిధులు అంచనా వేసుకొని వాటిని ఏ పనులకు ఎంత ఖర్చు చేయాలో ప్రణాళిక తయారు చేసుకొని, గ్రామ సభలో ఆమోదం తెలిపితేనే కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలో నమోదవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి షేక్ మలక్ బషీర్, వైస్ ఎంపిపి బండి మల్లిఖార్జున్ రావు, యంపిడీఓ కె.బాలశంకరరావు, సర్పంచ్‌లు వేల్పుల సునీత, యద్దనపూడి ఆనంద జ్యోత్స్న, ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు, కార్యదర్శులు కనగాల రవికుమార్, మీర్జావలి, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని లయన్స్ క్లబ్ రోడ్డు మార్గముకు సుమారు ముప్పై లక్షల రూపాయలతో నిర్మించబోయే రోడ్డు పనులకు సోమవారం మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర శంకుస్థాపన చేశారు. ఈ సందర్భముగా చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఈ రోడ్డు మార్గం సరిగ్గా లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కౌన్సిలర్ కొలగాని రాము ద్వారా తెలియడంతో 14వ ఆర్థిక సంఘం ప్రత్యేక నిధులతో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట పట్టణ వైసిపి అధ్యక్షులు ఆకుల బాజీ, కౌన్సిలర్ కొలగాని రాము, సామినేని మనోహర్, కో ఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంఘం జెండాల ఆవిష్కరణ

ప్రజాశక్తి-మైలవరం: దేశానికి అన్నం పెట్టే రైతన్నను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు వజ్రాల ధనలక్ష్మి అన్నారు. కేరళలో జరగనున్న ఆలిండియా కిసాన్ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ మండలంలోని మంగాపురం గ్రామంలో సోమవారం రైతు సంఘం జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులందరూ ఐక్యంగా ఉండి తమ సమస్యల పరిష్కారానికి పోరాటం చేయాలన్నారు. రైతు పండించిన పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వటంలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి వజ్రాల వెంకటరెడ్డి, రైతులు పటాపంచల శాంతారావు, నక్కనబోయిన జయమ్మ పాల్గొన్నారు.

స్వామిజీ మృతిపై విచారణ

ప్రజాశక్తి-నందిగామ: అంబారుపేట గ్రామంలోని శ్రీ సద్గురు బోధానందస్వామి ఆశ్రమ పీఠాధిపతి రామకృష్ణ స్వామీజీ సోమవారం తెల్లవారుజామున అనుమానాస్పదస్థితిలో మృతిచెందారు. ఆయన మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తూ రామకృష్ణ తల్లి భ్రమరాంబ, పలువురు నందిగామ పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో నందిగామ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.సతీష్ కేసు విచారిస్తున్నారు. రామకృష్ణ స్వామీజీ మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సందర్శించి నివాళులర్పించారు.

భవానీ దీక్షలకు అన్నదానమే : మంత్రి

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఈ నెల 15వ తేదీ నుండి 19వ తేదీ వరకూ జరగనున్న భవానీ దీక్ష విరమణ మహోత్సవముల సందర్భంగా వచ్చే యాత్రికుల కోసం అన్న ప్రసాదంను ప్యాకెట్ల రూపంలో బదులుగా అన్నదానం జరుపుటకు ఏర్పాటు చేయాలని దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ సోమవారం ఇఒ భ్రమరాంబకు సూచించారు. దీంతో అన్నదానం ఏర్పాటు చేయనున్నట్లు ఇఒ తెలిపారు.

సమస్యల పరిష్కారానికి పోరాటాలే శరణ్యం : శ్రీనివాస్



ప్రజాశక్తి-మైలవరం: సమస్యల పరిష్కారానికి పోరాటాలే శరణ్యమని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ అన్నారు. జి కొండూరు మండల సిఐటియు ఏడో మహాసభ సోమవారం స్థానిక కమ్యూనిటీ హాల్‌లో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు వై కోటయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ కనుసన్నల్లో పని పనిచేస్తుందన్నారు. దీని వల్ల కార్మికుల హక్కులను కాలరాస్తుందన్నారు కార్మికులంతా ఐక్యంగా ఉద్యమించాలన్నారు. అనంతరం ఎస్.సుందర్రావు అధ్యక్షులుగా, కె.బాలకృష్ణ కార్యదర్శిగా, వై.కోటయ్య వైస్ ప్రెసిడెంట్‌గా, ట్రెజరర్‌గా పి సునీత, సిహెచ్.ప్రశాంతి, జాయింట్ సెక్రెటరీ పి.రాజశేఖర్, సిహెచ్.సదారావు, బి.హీన బి.కుమారిలను సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం సిఐటియు మండల కార్యదర్శి ఎం.మహేష్ పాల్గొన్నారు.



పేదలకు వరం అన్నక్యాంటీన్ : నాగుల్‌మీరా

ప్రజాశక్తి-వన్‌టౌన్: టీడీపీ సీనియర్ నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని) సౌజన్యంతో నిర్వహించబడుతున్న మొబైల్ అన్న క్యాంటీన్ పేదలకు వరప్రసాదం లాంటిదని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్ధా వెంకన్న, రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా తెలిపారు. 45వ రోజు సోమవారం టిడిపి 48వ డివిజన్ అధ్యక్షుడు పేరాబత్తుల రమణ ఆధ్వర్యంలో ఈద్గ మహల్ వెనుక అన్న క్యాంటీన్ నిర్వహించారు. ఈ సందర్భంగా నాగుల్ మీరా మాట్లాడుతూ కేశినేని శివనాథ్ ముందుకు వచ్చి మొబైల్ అన్న క్యాంటిన్ ద్వారా పేదల ఆకలి తీర్చటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాదరబోయిన ఏడుకొండలు, కొట్టేటి హనుమంతరావు, వరికుప్పల నాగేశ్వరరావు, పుచ్చుపల్లి శీను, పిల్ల అచ్యుత్‌రావు, సుభాని తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్‌పై అవగాహన

ప్రజాశక్తి-కంచికచర్ల: కంచికచర్లలో సోమవారం రోడ్డు భద్రతా కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ నియంత్రణపై అవగాహనా ర్యాలీ



నిర్వహించారు. స్థానికంగా గల ఓ కార్పొరేట్ పాఠశాల విద్యార్థులతో కలిసి పోలీసులు ర్యాలీ నిర్వహించారు. ట్రాఫిక్ రూల్స్ పాటించండి, హెల్మెట్ ధరించండి, వాహనం నడుపుతూ ఫోన్ మాట్లాడరాదు అనే నినాదాలతో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ట్రాఫిక్ రూల్స్ కు సంబంధించిన వివిధ అంశాలను ప్లకార్డ్స్ ద్వారా కంచికచర్ల రహదారిపై ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల సుబ్రమణ్యం, సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** జగ్గయ్యపేట సిఐ ఎ.నాగమురళి ఆధ్వర్యంలో సోమవారం ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులతో పట్టణంలో ర్యాలీ నిర్వహించి అనంతరం ఎన్టీఆర్ కూడలి వద్ద మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట ఎస్సై బీవీ రామారావు, శ్రీ చైతన్య కళాశాల ప్రిన్సిపాల్ లావణ్య, డీన్ వి.కృష్ణ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

ప్రజాశక్తి-వన్‌టౌన్

ఆటోను ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో ఇద్దరు మృతిచెందారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కోడూరు గ్రామానికి చెందిన గునగంటి వెంకట్రావు ఆటో డ్రైవర్‌గా పనిచేస్తుంటాడు. ఈ నెల 11వ తేదీన నున్న గ్రామంలో శుభ కార్యానికి వెంకట్రావు తన తల్లి పద్మ, చెల్లి సుభాషిణి, కుమారుడు ధనూష్, ఇంటి పక్క నివసించే భారతిలను తీసుకుని వెళ్లాడు. తిరిగి ఆటోలో వస్తుండగా కొత్తూరు తాడేపల్లి గ్రామం దాటిన తరువాత పద్మ (53) ఆటోలో నుండి తల బయటపెట్టి వాంతులు చేసుకుంటుండగా ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో పద్మ ఆదివారం మృతిచెందింది. తీవ్ర గాయాలైన ద్విచక్ర వాహనదారుడు వైఎస్ఆర్ కాలనీకి చెందిన శ్రీనివాస్ (26) చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందాడు. టుటౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కుట్టు శిక్షణా తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి-వీరులపాడు: వీరులపాడు గ్రామంలో జనశిక్షణా సంస్థాన్ విజయవాడ వారిచే ఏర్పాటుచేసిన ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్‌ను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కిల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్ ప్ర్యాయనషిప్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మహిళల ఉన్నతికి స్వయం ఉపాధి పలు శిక్షణ కార్యక్రమాలను చేపట్టారని, ఇటువంటి కార్యక్రమాలను వినియోగించుకొని మహిళలు శిక్షణ తీసుకొని ఉపాధి అవకాశాలు పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోటేరు లక్ష్మి, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, జడ్పిటిసి అమర్లపూడి కీర్తి సౌజన్య పాల్గొన్నారు.



భవానీ దీక్షల విరమణ ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఈ నెల 15వ తేదీ నుండి 19వ తేదీ వరకూ జరగనున్న భవానీ దీక్షల విరమణ సందర్భంగా చేస్తున్న ఏర్పాట్లను డిప్యూటి పోలీస్ కమిషనర్ విశాల్ గున్ని దేవాలయ అధికారులతో కలిసి పరిశీలించారు. భవానీల గిరి ప్రదర్శన ప్రాంతం, స్నాన ఘాట్లు అయిన పద్మావతి ఘాట్, సీతమ్మవారి పాదాలు ఘాట్, దుర్గా ఘాట్, భవాని ఘాట్, మరియు పున్నమి ఘాట్‌లను పరిశీలించారు. అలాగే భవానీలకు సంబంధించిన హోమగుండాలు, మాల, ఇరుముడి విరమణ మరియు ప్రసాదం కౌంటర్‌ల ఏర్పాటు చేయు ప్రదేశాలను, క్యూ లైన్‌లను, మెట్లమార్గం, లిఫ్ట్ మార్గం, నడక మార్గం పార్కింగ్ ప్రదేశాలు మరియు ఇతర ప్రదేశాలలో ఏర్పాటు చేస్తున్న భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించి ఆయా శాఖల అధికారులకు తగు సూచనలను మరియు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డిసిపి కె.శ్రీనివాసరావు, ట్రాఫిక్ ఏడిసిపి టి.సర్కార్, సౌత్ ఎసిపి డాక్టర్ బి.రవికిరణ్, ట్రాఫిక్ ఏసిపి రామచంద్రరావు, వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ ఆర్.సురేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


భవానీ దీక్షల విరమణ ఏర్పాట్లపై సూచనలిస్తున్న డిసిపి

ఆర్‌బికెల్లో ధృవీకరించిన తేమ శాతమే తుది నిర్ణయం : జెసి

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్

రైతు భరోసా కేంద్రాలలో దవీకరించిన ధాన్యంలోని తేమశాతమే తుది నిర్ణయమని, మిల్లర్లు కొలిచే తేమశాతాన్ని పరిగణలోకి తీసుకోబోమని జాయింట్ కలెక్టర్ డా. అపరాజిత సింగ్ తెలిపారు. సోమవారం ఆమె స్పందన సమావేశపు మందిరంలో ధాన్యం సేకరణ విధానంపై పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని 25 మండలాల్లో 316 రైతు భరోసా కేంద్రాలు ఉన్నాయని, వాటిలో 262 రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు 84 వేల మెట్రిక్ టన్నుల ధాన్యంను సేకరించినట్లు తెలిపారు. తేమశాతం విషయంలో ఫిర్యాదులు వస్తున్నాయని, ఇందుకు రైతుభరోసా కేంద్రంలో సాంకేతిక సహాయకులు (టీఏ) దవీకరించిన తేమశాతాన్నే అంతిమంగా పరిగణించడం జరుగుతుందని, దీనికి మిల్లర్లు సూచించే తేమశాతాన్ని పరిగణలోకి తీసుకోబోమని, రైతులు దీనిని గమనించాలన్నారు. మాండూస్ తుపాను నేపథ్యంలో పంటలను కాపాడుకునే విధంగా అధికారులు, ప్రసార మాధ్యమాల ద్వారా రైతులను అప్రమత్తం చేశామన్నారు. ఆ సమయంలో 14 వేల మెట్రిక్ టన్నుల ధాన్యంను రైతుల నుంచి సేకరించామన్నారు. ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నప్పటికీ వాతావరణాన్ని ఎప్పటికప్పుడు గమనించుకుంటూ పంట నూర్పిడులు చేసుకోవాలని రైతులకు సూచించారు. ధాన్యం సేకరించిన రోజు నుంచి 21 రోజుల లోపు నగదును రైతు ఖాతాలకు తప్పనిసరిగా జమ చేస్తామన్నారు. తమకు నగదు జమ కాలేదని ఇప్పటి వరకు ఏ రైతు ఫిర్యాదు చేసిన సందర్భం లేదన్నారు.



మాట్లాడుతున్న జెసి అపరాజిత సింగ్

మద్దతు ధర, తేమశాతం, గోనె సంచులు, రవాణా తదితర అంశాల్లో రైతులకు ఎలాంటి సమస్య వచ్చినా తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన 9652014457 నెంబరుకు తెలియజేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల జిల్లా మేనేజర్ శ్రీధర్, వ్యవసాయ శాఖ అధికారి మనోహరరావు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాధాన్యత గుర్తించాలి : శ్రీధర్‌రెడ్డి

ప్రజాశక్తి-గన్నవరం : రక్తదానం ప్రతీ వ్యక్తి సామాజిక బాధ్యత కనుక పౌరులందరూ రక్తదానాన్ని ఒక స్వచ్ఛంద సేవ గా అలవర్చుకోవాలని ఇండియన్ రెడ్ క్రాస్ రాష్ట్ర చైర్మన్ శ్రీధర్‌రెడ్డి అన్నారు. రక్త దానం పై ప్రజలందరి లోనూ అవగాహన కల్పించడానికి నడకను చేపట్టిన ఢిల్లీ కి చెందిన కిరణ్ వర్మని స్థానిక ఎన్టీఆర్ వెటరినరీ కాలేజీ లో అభినందించి, మోమెంటో అందచేశారు. ఒక వ్యక్తి ఇచ్చిన రక్తంతో ముగ్గురి ప్రాణాలు కాపాడవచ్చు అని,ఆరోగ్యవంతులు ప్రతీ మూడు నెలలకు ఒకసారి రక్త దానం చెయ్యవచ్చని ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ కోఆర్డినేటర్ బీవీఎస్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ మాధవి,రాజ్ కిషోర్, వెటరినర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, ఎం.విజయ కుమార్, శ్రీ రాయుడు,శ్రీ అనిల్ కుమార్ పాల్గొన్నారు.





రికార్డులను పరిశీలిస్తున్న అవనిగడ్డ డిఎస్పి

కోడూరు పోలీస్‌స్టేషన్‌లో తనిఖీ

ప్రజాశక్తి-కోడూరు : వార్షిక తనిఖీల్లో భాగంగా కోడూరు పోలీస్‌స్టేషన్‌ను అవనిగడ్డ డిఎస్పీ మహబూబ్ బాషా అవనిగడ్డ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాసరావుతో కలిసి పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ప్రాంగణం, చుట్టుపక్కల ప్రాంతాలను, రిసెప్షన్ వ్యవస్థ, రైటర్స్ రూమ్, కంప్యూటర్ ఆపరేటర్ రూమ్, అన్నింటిని పరిశీలించి స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. రికార్డులన్నీటిని క్షుణ్ణంగా పరిశీలించి ప్రతి రికార్డును తప్పనిసరిగా అప్డేట్ సమాచారం నమోదు చేస్తూ ఉండాలని, సమాచారం నమోదు విషయంలో అలసత్వం వహించ వద్దని తెలిపారు. సిబ్బంది పనితీరు, రికార్డ నిర్వహణ పట్ల సంతప్తి వ్యక్తపరిచారు. కోడూరు ఎస్సై వి.రాజేంద్రప్రసాద్, స్టేషన్ సిబ్బంది మహిళా పోలీసులు పాల్గొన్నారు.

వీరనేతాజీకి నివాళి

ప్రజాశక్తి-గుడివాడ : పిసిసి మాజీ సభ్యుడు, జిల్లా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గానుగుల వీరనేతాజీ గుడివాడలోని ఆయన స్వగహంలో గుండెపోటుతో మృతి చెందారు. సోమవారం అయన బౌతికకాయానికి పలువురు నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మండలి బుద్ధ ప్రసాద్, పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజులు మాట్లాడుతూ నేతాజీ లాంటి నిబద్ధతగల రాజకీయ నాయకులు రాజకీయాల్లో అరుదుగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లాం తాంతియ కుమారి, సుంకర పద్మశ్రీ, తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాలతో పేదలకు మేలు : కైలే

ప్రజాశక్తి-పమిడిముక్కల : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని మామిడిపల్లి గ్రామ సర్పంచ్ ఆబుదాలపల్లి సుబ్రహ్మణ్యం నూతన గహప్రవేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అమ్మఒడి, నాడు-నేడు తదితర పథకాలతో పేదలకు అండగా ఉంటున్నారన్నారు. ఆర్‌బికెలు ఏర్పాటు చేసి రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధర వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నారన్నారు. మర్రి దుర్గారావు, పాతూరు చంద్రపాల్, ఎలమంచిలి గణేష్, ఆగిరిపల్లి కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు అక్కినేని సతీష్ పాల్గొన్నారు.

వెంకటకృష్ణ సేవలు ఎనలేవని : టిడిపి

ప్రజాశక్తి-గుడివాడ : నిస్వార్థ రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనం వెంకటకృష్ణారావు అని, తెలుగుదేశం పార్టీకి ఆయన చేసిన సేవలు ఎనలేనివనీ మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం నందివాడ మండల టిడిపి నాయకులు పల్లపోతు వెంకటకృష్ణారావు 10వ వర్ధంతి కార్యక్రమన్ని మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన నందివాడ గ్రామ సెంటర్లో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, సర్పంచ్‌లు కాకర్ల సుభాస్‌చంద్రబోసు(సురేష్), టిడిపి జిల్లా నాయకులు యలమంచిలి సతీష్‌లు వెంకటకష్ణ చిత్రపటానికి పూల మాలలతో నివాళులర్పించారు. మండల టిడిపి అధ్యక్షుడు సన్యాసిరావు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని విఆర్‌ఒల వినతి

ప్రజాశక్తి-గన్నవరం : పని ఒత్తిడి కారణంగా చనిపోయిన గ్రామ రెవెన్యూ అధికారుల కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం గన్నవరం తాహసిల్దార్ కార్యాలయంలో విఆర్వోలు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు అర్జునరావు మాట్లాడుతూ వారి కుటుంబ సభ్యులకు వెంటనే 25 లక్షలు ఆర్థిక సహాయం చేసి వారి కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు జీవో 658 ప్రకారం వెంటనే ఉద్యోగం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు** : గ్రామ రెవెన్యూ అధికారుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం మండల గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం ఆధ్వర్యంలో తాసిల్దార్ ఎండి రెహెమాన్ సుల్తానా కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల రెవిన్యూ అధికారులు సంఘం అధ్యక్షులు వెంకన్న మాట్లాడుతూ పని ఒత్తిడి కారణంగా చనిపోయిన గ్రామ రెవెన్యూ అధికారులు కుటుంబాలకు న్యాయం చేయాలని, వారి కుటుంబ సభ్యులకు వెంటనే 25 లక్షల రూపాయల ఆర్థిక సహాయం తో పాటు వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు భాస్కర్ రావు, ప్రకాష్, రవి, ప్రసాద్, మల్లికార్జునరావు, రామస్వామి పాల్గొన్నారు.



గుడ్లవల్లేరులో వినతిపత్రం అందిస్తున్న దృశ్యం



కరాటేలో విద్యార్థులకు పతకాలు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం బాలుర హైస్కూల్ ప్లే గ్రౌండ్ నందు కరాటే మాస్టర్ యు. వెంకట్రావు శిక్షణలో బాలబాలికలు కరాటే పోటీలలో విజయో త్సవ సభ కార్యక్రమం సోమవారం జరిగింది. జాతీయస్థాయి అంబేద్కర్ మెమోరియల్ కరాటే పోటీల్లో గన్నవరానికి చెందిన కరాటే మాస్టర్ వెంకట్రావు బందం అండర్ 12 విభాగంలో ఎం మోహిత్ ధ్రువ శరణ్యప్రియ, కీర్తి ,ప్రనిష్, దర్శని ప్రియ ,మనోజ్ఞ ,సలోమిలు ప్రథమ స్థానం సాధించి బంగారు పతకాలను కైవసం చేసుకున్నారు. అండర్ 14 విభాగంలో ధనుష్ దుర్గారావు కార్తీక్ మాధవ్, నిత్యశ్రీ చైత్ర ,వర్షిత్ సాయి ప్రథమ స్థానంలో నిలిచి పతకాలు సాధించారు. ఆదిత్య, లోహిత్, ఆర్య ,సిల్వర్ మెడల్ సాధించారు. కాగా వీరిని గన్నవరం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మడుపల్లి బాలకష్ణమూర్తి, డాక్టర్ చంద్రశేఖరరావు, కోశాధికారి గంప సాంబశివరావు, ఉపాధ్యక్షులు ఎస్ శ్రీనివాసరావు, కోచ్ యు వెంకట్రావు మొదలగువారు గెలుపొందిన బాల బాలికలను అభినందించారు.

జిల్లాస్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో 'స్రవంతి' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గన్నవరం : భవానీపురం నేతాజీ హైస్కూల్‌లో జరిగిన జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో తమ పాఠశాల విద్యార్థులు ప్రతిభచాటారని స్థానిక స్రవంతి హై స్కూల్ ప్రిన్సిపాల్ కొమ్మినేని రామకృష్ణ తెలిపారు. విద్యార్థులు ఎస్‌విఎన్ ప్రకాష్ (10వ తరగతి) ,బి.గణేష్ కుమార్(9వ తరగతి) వై.శ్రీదేవి(8వ తరగతి), జిల్లాలో ప్రథమ స్థానం సాధించి జనవరి 21,22 తేదీల్లో కడపలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారని అన్నారు. సోమవారం పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో కె.రామకష్ణ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా తమ విద్యార్థులు జిల్లా రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నట్టు తెలిపారు. ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు విజేతలకు అభినందనలు తెలిపారు.

ధాన్యం కొనుగోళ్లలో సమస్యల పరిష్కారానికి కృషి : సింహాద్రి

ప్రజాశక్తి-చల్లపల్లి : ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులు తమకు ఏ సమస్య వచ్చినా వెంటనే తనకు ఫోన్ చేస్తే పరిష్కారం చేస్తానని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. సోమవారం ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు, వైఎస్‌ఆర్‌సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కడవకొల్లు నరసింహారావులు అతిథులుగా విచ్చేసి చల్లపల్లిలో రామలింగయ్య ఎంపీపీ స్కూల్ ప్రాంగణంలో నాడు-నేడు నిధులు రూ.16 లక్షలతో నూతన అంగన్వాడీ కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మండలంలోని యార్లగడ్డ చిన్న ఎస్సీ కాలనీలో రూ.16లక్షలతో నూతన అంగన్వాడీ భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పురిటిగడ్డలో రూ.24.75 లక్షలతో నూతనంగా నిర్మించిన పీఏసీఎస్ కార్యాలయం, గోడౌన్ భవనం ప్రారంభించారు. లక్ష్మీపురంలో రూ.18.95 లక్షలతో నూతనంగా నిర్మించిన పీఏసీఎస్ కార్యాలయం, గోడౌన్ భవనం ప్రారంభించారు.బ ఈ సందర్భంగా ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు మాట్లాడుతూ ప్రస్తుత ప్రకతి వైపరిత్యంతో కలిగిన నష్టాన్ని పరిశీలించి రైతులను ఆదుకుంటామన్నారు. ఈ ఏడాది వరి పండించిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో రూ.1,450కి పైగా ధర లభించిందన్నారు. రైతులకు ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బంది వచ్చినా తనకు ఫోన్ చేసి చెప్పాలని వెంటనే పరిష్కారం చేస్తానని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్‌సిపి మండల అధ్యక్షులు వేమూరి గోవర్ధనరావు, జెడ్పిటీసీ రాజులపాటి కళ్యాణి, పీఏసీఎస్ చైర్మన్లు శీరం వెంకట సత్యన్నారాయణ (నానీ), యార్లగడ్డ సత్య ఆంజనేయ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



భోజనం చేయలేకపోతున్నాం

ఎపి ఫుడ్ కమిషన్ చైర్మన్‌కు బాలికల ఫిర్యాదు

ప్రజాశక్తి-ఎ.కొండూరు: వండిన కూరలే వండుతున్నారు... అసలు రుచి పచి ఉండడం లేదు... ఉదయం పూట చట్నీలో నీళ్లు కలుపుతున్నారు తినలేక పోతున్నాం... మజ్జిగ పోస్తున్నా తాగలేకపోతున్నా... కనీసం కడుపునిండా అన్నం కూడా పెట్టడం లేదు... అంటూ కస్తూరిబాగాంధీ విద్యాలయం బాలికలు ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ ప్రతాపరెడ్డికి విన్నవించారు. సోమవారం సాయంత్రం ఆయన ఎ.కొండూరులోని కస్తూరిబా విద్యాలయాన్ని సందర్శించి మెనూ ప్రకారం ఆహారం పెడుతున్నారా అని బాలికలను అడిగారు. బాలికలు సమాధానం చెప్పకపోవడంతో వైట్ పేపర్లు ఇచ్చి సమాధానం రాయమన్నారు. దీంతో బాలికలందరూ విద్యాలయంలో తమకు పెట్టే ఆహార విషయంలో వస్తున్న ఇబ్బందులను రాతపూర్వకంగా రాసి ఇచ్చారు. పిల్లలకు మెనూ ప్రకారం ఆహారం పెట్టకపోతే కఠిన చర్యలు తీసుకుంటానని ఆయన హెచ్చరించారు ఇక్కడ వంట వారికి ఏఎన్ఎంకు రాజకీయ అండదండలు ఉన్నాయని, వారు ఇక్కడ దీర్ఘకాలంగా ఉంటూ ఎవరి మాట వినకుండా వారు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని తమకు బాలికల తల్లిదండ్రుల నుంచి ఫిర్యాదులు అందినట్లు తెలిపారు ఇక నుండి ఫిర్యాదులు వస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని, మరో నెల రోజుల్లో ఇక్కడకు వస్తానని అప్పటికి ఏ సమస్య ఉన్న ఊరుకోనని ఆయన హెచ్చరించారు విద్యాలయంలో బాలికలు తమకు ఏమైనా సమస్యలు ఉంటే 9490 55 1117 నెంబర్‌కు వాట్సాప్ ద్వారా తెలపాలని కోరారు. ఈ లోపాలు ఎందుకు జరుగుతున్నాయని ప్రిన్సిపల్‌ను ప్రశ్నించగా మూడు నెలలుగా తమకు బిల్లులు రావడం లేదని, తాను అప్పులు తెచ్చి బాలికలకు పెడుతున్నానని చైర్మన్‌కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ సురేష్, డీఎస్ఓ పద్మ, డిఎం మూర్తి, తాసిల్దార్ సిహెచ్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు, గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారం అందజేయడంలో అధికారులు ఎటువంటి అవినీతికి పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎపి ఫుడ్ కమిషన్ చైర్మన్ సిహెచ్.విజయప్రతాప్‌రెడ్డి హెచ్చరించారు. ప్రజాఆరోగ్య పరిరక్షణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మధ్యాహ్న భోజన పథకం, అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీలలో భాగంగా సోమవారం ఇబ్రహీంపట్నంలోని గుంటుపల్లిలోని రేషన్ షాప్ నెంబర్ 44, అంగన్‌వాడీ ప్రైమరీ స్కూల్ 3, 4లను తనిఖీ చేశారు. అంగన్వాడి కేంద్రాల్లో కోడిగుడ్ల నాణ్యతను, ఆయిల్ ప్యాకెట్లు, పాలు, కందిపప్పు స్టాక్ రిజిష్టర్ ప్రకారం పరిశీలించారు. పిఎం మాతృవందన యోజన పథకంలో మొదటి కాన్పులో రూ.5 వేల నగదు గర్భిణీ స్త్రీలకు అందుతున్నది లేదని ఆరా తీశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించి మెనూ ప్రకారం భోజనం నాణ్యతను


గుంటుపల్లిలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న చైర్మన్

విద్యార్థులు నుండి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ పి.శివరామమూర్తి, డిప్యూటీ డైరెక్టర్ పి సురేష్, డిఎస్ఓ కోమలి పద్మ, ఐసిడిఎస్ పీడీ జి.ఉమాదేవి, ఇబ్రహీంపట్నం తహశీల్దార్ సూర్యారావు, తూనికలు కొలతల ఇన్‌స్పెక్టర్ ప్రకాష్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కంచికచర్ల: కంచికచర్ల, పరిటాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమలౌతున్న మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును ప్రతాపరెడ్డి సోమవారం పరిశీలించారు. పరిటాల హైస్కూల్‌లో 100 శాతం విద్యార్థులు మధ్యాహ్న భోజనం పథకం వినియోగించుకోవటంతో ఆయన అభినందించారు. కంచికచర్ల హైస్కూల్‌లో 500 మందికి పైగా విద్యార్థులు హాజరు ఉండగా, కేవలం 40 శాతం మంది విద్యార్థులు మాత్రమే మధ్యాహ్న భోజనం చేస్తుండటంతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి రోజూ కోడిగుడ్డు, ఇతర పోషక విలువలు కలిగిన మెనూ అందజేస్తున్నారన్నారు. ప్రతిరోజూ ఇద్దరు ఉపాధ్యాయుల చొప్పున విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం తిని, నాణ్యతను పరిశీలించాలని హెచ్ఎంను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డియం మూర్తి, ఎంఈఓ యల్ చిట్టిబాబు, పీడీయస్ డీటీ ఇస్మాయిల్ పాల్గొన్నారు.

వసతి గృహంలో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లి ఖిల్లా రోడ్డులోని గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహం, గురుకుల పాఠశాలను సోమవారం జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. 10వ తరగతి



విద్యార్థులకు గణితం సామాన్య శాస్త్రాల బోధనను పరిశీలించారు. రానున్న 10వ తరగతి పరీక్షలలో వసతి గృహ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించేలా ఇప్పటి నుండే కష్టపడాలన్నారు. ముఖ్యంగా గణితం సామాన్య శాస్త్రాలు కీలక సబ్జెక్టులుగా ఉంటాయన్నారు. గణితంలో ఆల్‌జీబ్రా జామింట్రీ ట్రిగోనామీటర్ వంటి పాఠ్యాంశాలపై ఎక్కువ దృష్టి పెట్టాలన్నారు. గురుకుల బాలికల వసతి గృహంలో విద్యార్థులకు అందిస్తున్న ఆహార పదార్థాలను కలెక్టర్ డిల్లీరావు పరిశీలించారు. కలెక్టర్ వెంట ఇబ్రహీంపట్నం మండల తహశీల్దార్ సూర్యారావు ఉన్నారు.

ఆర్టీసీ అధికారుల తీరుపై మంత్రికి ఫిర్యాదు


ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం డిపో ఆర్టీసీ అధికారుల తీరుపై ఇబ్రహీంపట్నం డిపో ఎన్ఎంయుఏ కమిటీ ఆధ్వర్యంలో



ఆర్టీసీ ఉద్యోగుల బృందం విజయవాడ ఆర్అండ్‌బి అతిథి గృహం వద్ద మంత్రి జోగి రమేష్‌ను కలిసి వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు తమను ప్రభుత్వ ఉద్యోగులుగా నియమించారనే కానీ స్థానిక డిపో అధికారులు మాత్రం తమ సమస్యలను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఓటిలు చెల్లించడం లేదన్నారు. గతంలో ఉన్న అలవెన్స్‌లు ఏవి చెల్లించడం లేదని, బస్సులు, రోడ్డు కండిషన్‌ను దృష్టిలోకి తీసుకోకుండా ఈపికే, కేఎంపిపిఎల్ పేరుతో పలు విధాలుగా సిబ్బందిపై కక్ష్య సాధింపు చర్యలు అరికట్టాలని కోరారు.

సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-విజయవాడ: వైద్య రంగంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకొస్తున్న సంస్కరణలు పేదలకు ఎంతో మేలు



చేకూరుస్తున్నాయని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. నియోజకవర్గ పరిధిలో కొత్తగా 8 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.3.95 లక్షల విలువైన చెక్కులను సోమవారం ఆయన ఆంధ్రప్రభ కాలనీలోని జనహిత సదనంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్లాది విష్ణు మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా గత మూడేళ్లలో 925 మందికి సుమారు రూ.4.31 కోట్ల మేర సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేసినట్లు వెల్లడించారు. 89 మందికి సుమారు రూ.2.38 కోట్లకు ఎల్ఓసి పత్రాలను అందించినట్లు చెప్పారు. వాంబేకాలనీ, దేవీనగర్, ఇందిరానాయక్ నగర్లలో ఒక్కొక్కటి రూ.80 లక్షలతో నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్ల నిర్మాణాలు తుది దశకు చేరుకున్నాయన్నారు. ఈకార్యక్రమంలో వైసిపి కార్పొరేటర్లు ఉద్ధంటి సునీత, శర్వాణీ మూర్తి, జానారెడ్డి పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులకు శిక్షణ

ప్రజాశక్తి-వీరులపాడు: మండల కేంద్రంమైన వీరులపాడు గ్రామంలోని వెలుగు క్రాంతి పథకం హాల్‌లో పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక శిక్షణా కార్యక్రమాలను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరమునకు గ్రామస్థాయి పంచాయతీరాజ్ అభివద్ధి ప్రణాళిక తయారీలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై స్థానిక ప్రజాప్రతినిధులకు, పంచాయతీరాజ్ అధికారులకు పూర్తి అవగాహన ఉండాలని తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న అభివద్ధి - ప్రాదేశిక లక్ష్యాలు - ప్రభుత్వ పనితీరు - పంచాయితీరాజ్ వ్యవస్థలో ప్రణాళికల రూపకల్పనలపై ప్రజాప్రతినిధులకు పూర్తి శిక్షణా -సమాచారం ఇవ్వాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజా ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోటేరు లక్ష్మి ముత్తారెడ్డి, జడ్పిటిసి అమర్లపూడి కీర్తి సౌజన్య, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం పాల్గొన్నారు.

ఇళ్లు తొలగించకుండా రిటైనింగ్ వాల్ నిర్మాణం

ఇరిగేషన్ ఎస్ఇకి సిపిఎం జిల్లా నాయకులు కాశీనాథ్ వినతి



ప్రజాశక్తి-విజయవాడ: రణదివే నగర్లో రిటైనింగ్ వాల్ నిర్మాణంలో ఇళ్లు తొలగించకుండా అలైన్‌మెంట్ ఉండేలా చర్యలు తీసుకోవాలని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ విజ్ఞప్తి చేశారు. సోమవారం నగరంలోని ఇరిగేషన్ శాఖ ఎస్ఇని ఆయన కార్యాలయంలో సిపిఎం నేతలు కలిశారు. ఈ సందర్భంగా కాశీనాథ్ మాట్లాడుతూ రిటైనింగ్ వాల్, అలైన్‌మెంట్‌పై ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొందని పేర్కొన్నారు. రెండు దశాబ్దాలుగా గోడ నిర్మాణం కోసం ప్రజలు పోరాడారని, తీరా దాని నిర్మాణం జరిగే సమయంలో ఇళ్లు తొలగిస్తామని అధికారులు చెబుతున్నారని అన్నారు. వరద నుండి ఇళ్లను రక్షించుకోవడానికి గోడ నిర్మించాలని పోరాడితే...ఇప్పుడు ఇళ్లే తొలగిస్తే ఎలా అని ఆయన ప్రశ్నించారు. అధికారులు కూడా ప్రజల వద్దకు వచ్చి వాస్తవ పరిస్థితులను వివరించి అవగాహన కలిగించాలన్నారు. దీనిపై ఎస్ఇ స్పందిస్తూ 95 శాతం ఇళ్లు తొలగించకుండా గోడ నిర్మాణం చేపడతామన్నారు. గోడ నిర్మాణంలో అడ్డంకిగా ఉండే 5 శాతం ఇళ్లను తొలగించినా వాటికి ప్రభుత్వం ప్రత్యామ్నాయం చూపుతుందన్నారు. ఇరిగేషన్ ఎస్ఇని కలిసిన వారిలో సిపిఎం తూర్పు నగర కార్యదర్శివర్గ సభ్యులు పుప్పాల కష్ణ, స్థానిక నాయకులు శివాజీ, లక్ష్మీనారాయణ, పి.శ్రీరాములు, లక్ష్మణ కుమార్ ఉన్నారు.



ఎస్ఎఫ్ఐ జాతీయ మహాసభకు పయనం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

హైదరాబాద్‌లో ఈనెల 13 నుండి 16వ తేదీ వరకు జరిగే ఎస్ఎఫ్ఐ 17 అఖిల భారత మహాసభకు ఎన్టీఆర్ జిల్లా నుండి నలుగురు ప్రతినిధులు పయనమై వెళ్లారు. ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే ఈ మహాసభకు ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు ఎం.సోమేశ్వరరావు, ఉపాధ్యక్షులు జి.గోపినాయక్, టి.ప్రణీత, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.కె జాహిదా, కంచికచర్ల మండల కార్యదర్శి ఎస్.కె.బాషా వెళ్లారు.

సీనియర్ టైలర్ సర్వేశ్వరరావు మృతి

ప్రజాశక్తి-తిరువూరు: సీనియర్ టైలర్, సిపిఎం అభిమాని జాదం సర్వేశ్వరరావు (80) సోమవారం సాయంత్రం అనారోగ్యంతో మరణించారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు, కుమార్తె ఉన్నారు. ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలోను, ఆ తర్వాత 1964లో సిపిఎం ఏర్పాటైన దగ్గర నుండి పార్టీ



సభ్యుడుగా కొనసాగుతూ పాత తిరువూరులో పార్టీ అభి వద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి సర్వేశ్వరరావు ఎనలేని కృషి చేశారు. వ్యవసాయ కార్మిక సంఘంలో సుదీర్ఘ కాలం పాటు పనిచేసి కూలిరేట్ల పెంపులో ప్రధాన పాత్ర పోషించారు. తిరువూరు పట్టణంలో పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో చేసిన పోరాటంలో సర్వేశ్వరరావు పాల్గొన్నారు. ఆయన మృతి పట్ల సిపిఎం రాష్ట్ర నాయకులు బి.ఆర్.తులసీరావు, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ, తిరువూరు పట్టణ కార్యదర్శి మేకల నాగేంద్రప్రసాద్ సంతాపం తెలిపారు.

ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి

ఆస్పత్రి పరిశీలనలో సిపిఎం రాష్ట్ర నాయకులు బాబూరావు డిమాండ్

ప్రజాశక్తి-విజయవాడ: అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, ఆ సెంటర్లలో వైద్య సేవలను మెరుగుపర్చాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు డిమాండ్ చేశారు. సోమవారం కండ్రిక అర్బన్ హెల్త్ సెంటర్‌ను ఆయన సందర్శించి రోగులు, ప్రజలు, సిబ్బందితో మాట్లాడారు. రోగులకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది తగినంత మంది లేనందున పూర్తి స్థాయిలో సేవలు అందడంలేదన్నారు. కార్పొరేట్ హాస్పిటళ్లలో వైద్యం అత్యంత ఖరీదైన నేపథ్యంలో అర్బన్ హెల్త్ సెంటర్లలో వైద్య సేవలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని జబ్బులకు వైద్య సేవలందించాలని కోరారు, డాక్టర్లను, సిబ్బందిని పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఖాళీగా ఉన్న లాబ్ టెక్నీషియన్, డేటా ఎంట్రీ ఆపరేటర్, స్వీపర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. థైరాయిడ్, టైఫాయిడ్ తదితర పరీక్షలు చేయాలని, మందులను అందుబాటులో ఉంచాలని అన్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులకు 15 రోజులకు సరిపడా మందులు ఇవ్వాలని కోరారు. ఎక్స్ రే యూనిట్లను ప్రతి అర్బన్ హెల్త్ సెంటర్లో ఏర్పాటు చేయాలన్నారు. సింగ్‌నగర్, పాయకాపురం ప్రాంతంలో స్కానింగ్ సెంటర్ నెలకొల్పాలని కోరారు. ఈ పర్యటనలో సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణారావు, నగర నాయకులు కె.దుర్గారావు, జి.ఝాన్సీ రాణి, స్థానిక నాయకులు సురేష్, పి.సాంబరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.


వైద్యునితో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

'స్పందన' అర్జీలు పరిష్కరించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : స్పందన అర్జీలు అసంపూర్తిగా పరిష్కరిస్తే తిరిగి రీఓపెన్ అయ్యే అవకాశం ఉందని, అసంపూర్తి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ అపరాజిత సింగ్ స్పందన నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. స్పందన అర్జీలపై కలెక్టర్ సమీక్షిస్తూ రీఓపెన్ అర్జీలు ఎక్కువగా రెవెన్యూ, పోలీస్ శాఖల్లో వస్తున్నాయన్నారు. రీఓపెన్ కేసుల వారి క్షుణ్ణంగా పరిశీలించి, రీఓపెన్ కు కారణాలు తెలుసుకోని నివేదిక సమర్పించాలన్నారు. ఒకరిద్దరు అధికారులు స్పందనకు హాజరు కాకుండా తనిఖీలకు వెళ్లినట్లు తెలుసుకున్న కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ సోమవారం శాఖాపరమైన తనిఖీలకు అవకాశం లేదని, అధికారులు స్పందనకు తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు. మాండూస్ తుపాను వల్ల కురిసిన వర్షాలకు జిల్లాలో ఎక్కడైనా పంట నష్టం జరిగిందా? క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఎక్కడైనా నష్టం జరిగితే వెంటనే ఎన్యూమరేషన్ నిర్వహించి, పంట నష్టం అంచనాలు తయారు చేయాలని వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రామదర్శిని నివేదికలు అప్లోడ్ చేయాలన్నారు. ప్రతి శనివారం హౌసింగ్ డే కావున, వచ్చే శనివారం మండల ప్రత్యేక అధికారులు వారి మండలాల్లో గృహనిర్మాణ లేఅవుట్లు సందర్శించి ఇప్పటి వరకు చేపట్టిన పనులపై నివేదిక సమర్పించాలన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా

ఈ సమావేశంలో డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లు, ముడా వీసీ బి. నారాయణరెడ్డి, ఆర్డీఓ ఐ. కిషోర్, డ్వామా పీడీ జి వి. సూర్యనారాయణ, సిపిఓ వై. శ్రీలత, ఏడీ సర్వే గోపాల్ రాజు, డిఎస్ఓ పార్వతి, డిఆర్ డిఏ వీడి పిఎస్ఆర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



శివానందరావుని పరామర్శిస్తున్న బుద్ధప్రసాద్

మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్‌కు పరామర్శ

ప్రజాశక్తి-అవనిగడ్డ : మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొక్కిలిగడ్డ శివానందరావుని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ సోమవారం పరామర్శించారు. శివానందరావుకు ఇటీవల కాలుక శాస్త్ర చికిత్స చేయించుకున్న నేపథ్యంలో ఆయన ఆసుపత్రి నుండి ఇంటికి తిరిగి రాగా శివానంద రావుని బుద్ధప్రసాద్ పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయనతోపాటు టిడిపి నేతలు ఉప్పల్ ప్రసాద్ కొక్కిలిగడ్డ నాగరాజు తిరుమల శెట్టి మస్తాన్ తదితరులు పాల్గొన్నారు

పాడి రైతుల సంక్షేమమే ధ్యేయం : చలసాని

ప్రజాశక్తి-గన్నవరం

పాడి రైతుల సంక్షేమమే ధ్యేయంగా కృష్ణా మిల్క్ యూనియన్ పాటు పడుతోందని విజయ డెయిరీ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు పేర్కొన్నారు. స్థానిక విజయ డెయిరీ ఫీడ్ మిక్సర్ ప్లాంట్లో సోమవారం పాడి రైతులకు బోనస్ పంపిణీ నిమిత్తం గన్నవరం క్లస్టర్ పరిధిలోని 103 సొసైటీలకు రూ 1.10 కోట్లు అందజేశారు . ఈ సందర్భంగా చలసాని మాట్లాడుతూ యూనియన్ పరిధిలోని వెయ్యి సొసైటీలకు రెండవ విడత బోనస్ క్రింద లీటరు పాలకు రూ . 7.10 చొప్పున రూ . 18 కోట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు . ప్రతి యేటా రైతులకు మూడు విడతలుగా బోనస్లు పంపిణీ కోసం యూనియన్ రూ . 60 కోట్లు వెచ్చిస్తున్నట్లు చెప్పారు . యూనియన్ అందిస్తున్న సహాయ సహకారాలు వల్ల పాల సేకరణ గతంలో పోల్చితే 25 శాతం పెరిగిందన్నారు. రైతులకు అనేక ప్రోత్సాహకాలు అందిస్తున్నామని చెప్పారు. గ్రామాల్లో రైతులను కలిసి పాల ఉత్పత్తి పెంపుదలకు విజయ డైరీ అందిస్తున్న ప్రోత్సాహకాలను సంక్షిప్తంగా తెలియజేస్తున్నామని చెప్పారు. పాడి రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుం టుందన్నారు. డైరెక్టర్లు దాసరి వెంకటబాలవర్ధనరావు, పాలడుగు నాని , చలసాని చక్రపాణి, తిరుమలగిరి స్వర్ణకుమారి , పలగాని కొండలరావు , ట్రస్ట్ బోర్డ్ సభ్యులు . పి . రత్నప్రసాద్ (నాని), కోటిరెడ్డి , ఎండీ కొల్లి ఈశ్వరబాబు , జీఎం జీ , అనిల్ కుమార్, గన్నవరం క్లస్టర్ మేనేజర్ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు .



బోనస్ పంపిణీకి నగదు ఇస్తున్న చలసాని

సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూడాలి : జడ్‌పి చైర్‌పర్సన్



మాట్లాడుతున్న జడ్‌పి చైర్‌పర్సన్ ఉప్పాల హారిక

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని జడ్పీ చైర్ పర్సన్ ఉప్పల హారిక కోరారు. గుడ్లవల్లేరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సోమవారం ఎంపీపీ కొడాలి సురేష్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా పరిషత్ పర్సన్ ఉప్పల హారిక మాట్లాడుతూ పేద బడుగు బలహీనవర్గాల అభివద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని వాటిని ప్రభుత్వ అధికారులు ప్రజలకు సంపూర్ణంగా అందించడంలో కషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు గ్రామాల్లో నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు. కవుతరం ఒకటో వార్డు లోని అంగన్వాడి 2 సెంటర్ కు అంగన్వాడి భవనం నిర్మాణానికి ఇరిగేషన్ స్థలంలో కవుతరం గ్రామపంచాయతీ తీర్మానించి ఐసిడిఎస్ కు అందించి రెండు సంవత్సరాలు కావస్తున్న నిర్మాణ పనులు ఇంతవరకు చేయలేదని ఎంపీటీసీ దుర్గ భవాని ప్రశ్నించారు. దీనిపై జెడ్పి చైర్ పర్సన్ ఇరిగేషన్ ఎస్ఇతో మాట్లాడి నిర్మాణ పనులు జరిగేలా చూస్తారని హామీ ఇచ్చారు. తొలుత మండల పరిషత్ కార్యాలయం ఎదుట హారిక మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సాయన రవికుమార్, ఎంపీడీవో దారపు శ్రీనివాస్, ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గన్నవరం పాలిటెక్నిక్ కళాశాలకు జాతీయ గుర్తింపు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం ప్రభుత్వ పాలిటెక్నిక్‌కు నేషనల్ బోర్డు అక్రిడియేషన్ జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. ఈ మేరకు నేషనల్ బోర్డు అఫ్ ఎక్రేడియాషాన్ ఢిల్లీ వారు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ పాలిటెక్నిక్ లో మెకానికల్ మరియు ఎలక్ట్రికాల్ కోర్స్ ల నందు డిప్లొమాని అందిస్తున్నారు. ఈ పాలిటెక్నిక్ లో విద్యార్థులకు కావలిసిన అన్ని లాబ్స్ మరియు వర్క్ షాప్ , అధునాతన గ్రంధాలయం, కంప్యూటర్ ల్యాబ్ , కమ్యూనికేషన్స్ ల్యాబ్, విశాలమైన ఆటస్థలం అందుబాటులో ఉన్నాయి. సుమారు 360 మంది విద్యార్థులు ఈ కాలేజీలో సాంకేతిక విద్యాభ్యాసం చేస్తున్నారు. గత సెప్టెంబర్ మాసంలో ఢిల్లీ నుంచి విచ్చేసిన నేషనల్ బోర్డు అఫ్ ఎక్రేడియాషాన్ తనిఖీ బందం ఈ కాలేజిలో ఉన్న సదుపాయాలు, మౌలిక వసతులు, ల్యాబ్ సౌకర్యములు , విద్యా భోధన , కాంపస్ ప్లేస్మెంట్స్ పరిశీలించిన నివేదికను అందజేసింది. మన రాష్ట్రంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ విభాగంలో ఈ గుర్తింపు పొందిన మూడవ కాలేజీ గా, ఆంధ్ర యూనివర్సిటీ పరిధిలో మొట్టమొదటి జాతీయ స్థాయి గుర్తింపు పొందిన కాలేజిగా మరియు ఎలక్ట్రికాల్ కోర్స్ విభాగంలో రాష్ట్రంలో మొదటి కాలేజి గా నిలిచింది. ఈ గుర్తింపు రావడానికి ఎంతో కషి చేసిన అధ్యాపకులకు , ఆఫీసు సిబ్బందిని, వర్క్ షాప్ సిబ్బందిని కాలేజ్ ప్రిన్సిపాల్ పద్మావతి అభినందించారు. అలాగే ఉన్నతా ధికారులకు , ముఖ్యంగా సాంకేతిక విద్యాశాఖ సంచాలకులు సి . నాగరాణి, కార్యదర్శి విజయభాస్కర్, సంయుక్త సంచాలకులు పద్మారావు సహకారానికి కతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో మెకానికల్ కో ఆర్డినేటోర్ శ్రీ వి.ఎలిష్కా ఎలక్ట్రికాల్ కోర్స్ విభాగాధిపతి శ్రీ మురళీకష్ణ , జనరల్ విభాగాధిపతి శ్రీనివాసు మరియు పరిపాలనా అధికారి శ్రీ వెంకటేశ్వర రావు పాల్గొన్నారు.



టీమ్ తో అధ్యాపకులు

శేషాద్రిరావు ఇంజినీరింగ్ కళాశాలకు అవార్డులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

స్థానిక శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల రాష్ట్ర స్థాయిలో నలుగురు కేటగిరీలలో ప్రతిష్టాత్మక ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అవార్డులు పొందినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జివిఎస్ఎన్ఆర్వి ప్రసాద్ సోమవారం తెలిపారు. ఐఎస్‌టిఈ ఆంధ్రప్రదేశ్ సెలక్షన్ రాష్ట్ర స్థాయిలో ఇంజనీరింగ్ విద్యలో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, అధ్యాపకులకు వివిధ సంస్థలు లేదా వ్యక్తుల పేరిట వార్షిక అవార్డులు ప్రకటించడం విధితమే. శ్రీకాకుళం జిల్లాలోని ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్, టెక్కలి వేదికగా 2021 వ సంవత్సరానికి ఐఎస్‌టిఈ రాష్ట్ర అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందు శేషాద్రి రావు గుడ్లవల్లేరు కాలేజీకి నాలుగు అవార్డులు దక్కటం విశేషం. బెస్ట్ టీచర్ క్యాటగిరిలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ వర్రే వర ప్రసాద్, టాలెంట్ అండ్ ఎక్సెంట్ క్యాటగిరిలో ఆదర్శ విద్యార్థి అవార్డు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విద్యార్థి ఉడుతు మానస్ భరించగా బెస్ట్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ స్టూడెంట్ గా లక్ష్మి ఇంద్రాణి ,ఉత్తమ విద్యార్థి ఆవిష్కర్తగా ఆవిష్కరణల కేటగిరిలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విద్యార్థిని జే దీప్తి నిలిచారని తెలిపారు. రాష్ట్ర అవార్డులు పొందిన వీరిని కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి కోదండ రామారావు, డాక్టర్ ఎం ఆర్ సి హెచ్ శాస్త్రి, డైరెక్టర్ డాక్టర్ బి కరుణ కుమార్, యాజమాన్య సలహాదారులు డాక్టర్ పి రవీంద్రబాబు, విద్యార్థులు అభినందించారు.



అవార్డు అందుకుంటున్న దృశ్యం

వైసిపి కార్యాలయానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-పెనమలూరు : పోరంకిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పెనమలూరు నియోజకవర్గ కార్యాలయానికి శంకుస్థాపన సోమవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పెనమలూరు ఎమ్మెల్యే పార్థసారథి, వైఎస్ఆర్సీపీ మైనార్టీ నాయకులు మహమ్మద్ సిద్ధిక్ తదితరులు పాల్గొన్నారు.



శంకుస్థాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే

చెత్త విభజనపై ప్రజలకు అవగాహన

ప్రజాశక్తి - విజయవాడ క్లీన్ ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా ఈనెల 12 నుండి 18వ తేదీ వరకు వారం రోజులపాటు నగర ప్రజలకు తడి పొడి చెత్త విభజనపై అవగాహన కల్పిస్తున్నారు. నగరంలోని 286 సచివాలయ పరిధిలో 64 శానిటరీ డివిజన్లలో గల 3 లక్షల కుటుంబాల వారికి ఇంటి నుండి వచ్చే చెత్తను వారి ఇంటి వద్దనే తడి పొడి, ప్రమాదకర వ్యర్థాలుగా విభజించి తడి చెత్తను ఆకుపచ్చ డబ్బాలో, పొడి చెత్తను నీలిరంగు డబ్బాలో, ప్రమాదకర వ్యర్థాలు ఎరుపు రంగు డబ్బాలో వేరు చేసి నగరపాలక సంస్థ సిబ్బందికి అందజేయాలని విషయంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. దీనిలో భాగంగా సోమవారం 51డివిజన్లోని 161వ సచివాలయం, 40వ డివిజన్ 124 సచివాలయం పరిధిలోని భవానీపురంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. కరపత్రాలు పంపిణీ చేసి, సిఎన్జీ ఆటోలకు స్టిక్కర్లు అంటించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీఎంఓహెచ్ డాక్టర్ పి రత్నావళి, డాక్టర్ ఇక్బాల్, ఎస్ఎస్ ఓబేశ్వరరావు, ఎస్ఎస్ శివరామ ప్రసాద్ పాల్గొన్నారు.



నీటి మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలి

టాక్స్ పేయర్స్ అసోసియేషన్

ప్రజాశక్తి - విజయవాడ : వ్యక్తిగత గహాల నీటి కుళాయిలకు నీటి మీటర్లు పెట్టడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని టాక్స్ పేయర్స్ అసోసియేషన్ విజయవాడ నగర అధ్యక్ష కార్యదర్శులు వి.సాంబిరెడ్డి, ఎం.వి.ఆంజనేయులు పేర్కొన్నారు. విజయవాడ మధురానగర్ పసుపుతోట ప్రాంతంలో వ్యక్తిగత నివాస గహాలకు మున్సిపల్ అధికారులు పెట్టిన నీటి మీటర్లను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. నీటి మీటర్లుపెడితే నలుగురు మనుషులు ఉన్న కుటుంబం ఇప్పుడున్న రేట్ల ప్రకారం సంవత్సరానికి రూ.7 వేలు నీటి చార్జీలుగా చెల్లించాల్సి వస్తుందన్నారు. సోమవారం వారు మీడియాతో మాట్లాడుతూ ఏటా 7 శాతం చొప్పున ఆటోమేటిక్‌గా చార్జీలు పెరుగుతాయన్నారు. గతంలో కుళాయికి నెలకు రు.80లు గా ఉండే నీటి చార్జీలను ఇంటిపన్నుతో ముడి పెట్టారని, దీనితో ఆనాడే నీటిచార్జీలు భారీగా పెరిగాయన్నారు. ఏటా 7 శాతం ఆటోమేటిక్ గా పెంచటంవలన అసలు పెంపుదలపై మరో 83 శాతం అదనంగా పెరిగాయన్నారు. ఇప్పుడు మీటర్లు పెట్టడంవలన ఈ చార్జీలు రెట్టింపు అవుతాయని పేర్కొన్నారు. ఈ భారాలను ప్రజలు సంఘటితంగా ఎదుర్కొవాలన్నారు.

రైతన్నకు దిక్కెవరు?

మొదటి పేజీ తరువాయి

మొలకెత్తుతోంది. తడిచిన పనలు కట్టేత కట్టే సయమంలోనూ ఎకరానికి నాలుగు నుంచి ఐదు బస్తాల గింజలు రాలిపోతాయని రైతులు చెబుతున్నారు. తడిసిన గడ్డి కూడా పశుగ్రాసానికి పనికిరాదంటున్నారు. తడిచి రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధరకు సేకరించినా ఒక్కో ఎకరానికి రూ.15 వేల వరకు నష్టం వాటిల్లుతుందని రైతులు చెబుతున్నారు. కోతలకు ముందు 33 శాతానికిపైగా పంట దెబ్బతింటే పంటల బీమా పథకం రైతులకు వర్తిస్తుంది. అయితే కోత కోసిన అనంతరం పనలపై ఉన్న వరి పైరు దెబ్బతినడంతో రైతులకు ఎటువంటి బీమా పరిహారం లభించదు. ప్రభుత్వం నిబంధనలు సడలించి జాతీయ విపత్తు నిధి నుంచి పరిహారం అందిస్తేనే రైతులకు ఒకింత ఊరట కలుగుతుంది.

పొంతన లేని అంచనాలు !

ఘంటసాల మండలం చిట్టూర్పులో 1850 ఎకరాలకుగానూ 1090 ఎకరాలు, కొత్తపల్లిలో 800 ఎకరాలకుగానూ 600 ఎకరాలు వరి కోతలు పూర్తయి పనలపై ఉంది. అయితే నష్టం అంచనాల్లో మాత్రం మండలంలోని 20 గ్రామాల్లో 1,625 ఎకరాలు మాత్రమే నష్టపోయినట్లు ప్రాథమికంగా అంచనా వేశారు. ఈనేపథ్యంలో వ్యవసాయ అధికారుల అంచనాలకు, క్షేత్రస్థాయిలో జరిగిన పంట నష్టానికి పొంతన లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

సోమవారం నాటికి నష్టం అంచనా

మండలం పేరు	గ్రామాల సంఖ్య సంఖ్య	నష్టం అంచనా (ఎకరాల్లో)
అవనిగడ్డ	03	0,300
నాగాయలంక	09	0,750
కోడూరు	09	1,858
మోపిదేవి	09	1,000
మొవ్వ	17	6,150
చల్లపల్లి	09	2,320
ఘంటసాల	20	1,625
గూడూరు	20	1,340
తోట్లవల్లూరు	12	0,445
కంకిపాడు	12	0,835
బాపులపాడు	12	0,793
పమిడిముక్కల	16	3,718
పెడన	18	1,340
కృత్తివెన్ను	07	0,057
మొత్తం	173	22,594

కృష్ణాజిల్లాలో 196 మిమీ వర్షపాతం నమోదు

చల్లపల్లిలో అత్యధికంగా 44.2

మండూస్ తుపాను ప్రభావానికి ఆదివారం నుంచి సోమవారం ఉదయం 8.30 గంటల వరకు కృష్ణాజిల్లాలోని 14 మండలాల్లో 196 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అత్యధికంగా చల్లపల్లి మండలంలో 46.2 మిమీ నమోదైంది. ఘంటసాలలో 34.2, కోడూరులో 31.2, మోపిదేవిలో 26.4, అవనిగడ్డలో 24.8, నాగాయలంకలో 13.4, మొవ్వలో 8.6, పెనమలూరులో 4.6, మచిలీపట్నంలో 2.4, కంకిపాడులో 1.4, తోట్లవల్లూరులో 1.4, పమిడిముక్కలలో 1.2, ఉయ్యూరులో 0.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

మొదటి పేజీ తరువాయి

టీచర్ల బదిలీల ప్రక్రియ ప్రారంభం

వారికి మాత్రమే పాయింట్లు కేటాయిస్తామని ప్రభుత్వం మెలిక పెట్టింది. ఉమ్మడి కృష్ణాజిల్లాలో 400 మంది ఈ నిర్ణయం వల్ల నష్టపోనున్నారు. మస్కూలర్ డిస్ట్రోపి, తలసెమియా, డయాబెటిస్ వ్యాధులున్న వారిని ప్రాధాన్యత క్రమం నుంచి తొలగించారు. దీని కారణంగా 25 మంది వరకు నష్టపోతున్నారు. గుర్తింపు పొందిన ఉపాధ్యాయ సంఘాల్లోని జిల్లా అధ్యక్ష కార్యదర్శులకు స్పెషల్ పాయింట్లు తొలగించారు. ఈ పాయింట్లు కొనసాగించాలని యూనియన్లు కోరుతున్నాయి. ప్రతి మండలంలోనూ కేటగిరి 1, కేటగిరి 2 పోస్టుల్లో (హౌస్ రెంట్ అలవెన్స్ 16, 12 శాతం ఉన్నవి) జిల్లాలో 250కుపైగా పోస్టులు బ్లాక్‌లిస్టులో పెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ పోస్టులను రికమండేషన్లలో భర్తీ చేయాలనే ప్రయత్నాలపై ఉపాధ్యాయ వర్గాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

పాయింట్లు కేటాయింపుపై స్పష్టత కరువు

ఒకే పాఠశాలలో ఎనిమిదేళ్లు సర్వీసుదాటిన ఉపాధ్యాయులు, ఐదేళ్ల సర్వీసు దాటిన ప్రధానోపాధ్యాయులు తప్పనిసరిగా బదిలీ కావాలని ప్రభుత్వం స్పష్టంచేసింది. జీరో సర్వీసుతో ఉపాధ్యాయులంతా బదిలీకి దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. బదిలీ కోరుకునే ప్రతి ఉపాధ్యాయుడు దరఖాస్తు చేసుకోవచ్చు. పాఠశాలల విలీనంతో ప్రభావితమైన ఉపాధ్యాయులకు ప్రభుత్వం అదనపు పాయింట్లు కేటాయించింది. స్పెషల్ కేసుల జాబితాలో గతంలో లేని వ్యాధులూ చేర్చింది. గుర్తింపు పొందిన ఉపాధ్యాయ సంఘాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు అదనపు పాయింట్లు ఇచ్చే విధానం ఎత్తేసింది. మున్సిపల్ ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించి మార్గదర్శకాలను తర్వాత జారీ చేస్తామని తెలిపింది. ఈ విద్యా సంవత్సరం ప్రారంభంలో పలు ప్రాథమిక పాఠశాలలో 3, 4, 5 తరగతులను సమీపంలో గల ఉన్నత పాఠశాలల్లో విలీనం చేశారు. ఆయా పాఠశాలల్లో బిఇడి అర్హత కలిగిన ఎస్‌జిటిలను తాత్కాలికంగా ఉన్నత పాఠశాలలకు కేటాయించారు. అటువంటి వారికి కౌన్సెలింగ్‌లో పాత పాఠశాల మార్కులు వస్తాయా లేక కొత్త పాఠశాల నుంచి కేటాయిస్తారో స్పష్టత లేదని ఉపాధ్యాయ సంఘాల నాయకులు అంటున్నారు.

బదిలీ షెడ్యూల్ ఇలా

సోమవారం నుంచి వచ్చే ఏడాది జనవరి 12వ తేదీ వరకు బదిలీ ప్రక్రియ కొనసాగుతుంది. ఈనెల 12, 13 తేదీల్లో వెబ్‌సైట్లో ఖాళీల వివరాల ప్రదర్శన, 14 నుంచి 17వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ, 18 నుంచి 19వ తేదీ వరకు బదిలీల దరఖాస్తుల పరిశీలన, 20 నుంచి 22 వరకు సీనియారిటీ జాబితాల ప్రదర్శన, అభ్యంతరాలు అప్‌లోడు చేయడం, 23, 24 తేదీల్లో అభ్యంతరాల పరిశీలన, 26న ఫైనల్ సీనియారిటీ ప్రదర్శన, 27 నుంచి 2023 జనవరి 1వ తేదీ వరకు వెబ్ ఆప్షన్ల ఎంపిక జరుగుతాయి. జనవరి 2 నుంచి 10వ తేదీ వరకు బదిలీ కోరుకున్న ఉపాధ్యాయులకు పాఠశాలల కేటాయింపు, 11న కేటాయింపుల్లో ఏమైనా తేడాలుంటే అభ్యంతరాలు, 12న బదిలీల ఉత్తర్వులు డౌనలోడు వంటి ప్రక్రియ కొనసాగుతుంది.

దెబ్బతిన్న ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

దయాదాక్షిణ్యాలకు వదిలేయవద్దన్నారు. ధాన్యం సేకరణలో ఆర్‌బికెల్లో నిర్ధారించిన తేమశాతాన్ని మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలని, రైసు మిల్లు వద్ద తేమశాతాన్ని నిర్ధారించడాన్ని మానుకోవాలని అన్నారు. రైతులకు కొరత లేకుండా గోని సంచులు అందించాలన్నారు. ధాన్యం ఆరబెట్టడానికి, కప్పుకోవడానికి పట్టాలను ప్రభుత్వమే ఉచితంగా ఇవ్వాలన్నారు. కాటా వేసిన ధాన్యాన్ని జాప్యంలేకుండా ఆర్‌బికెల బాధ్యతతో మిల్లులకు రవాణా చేయాలన్నారు. కాటా కూలి, రవాణా ఛార్జీలను ప్రభుత్వమే పూర్తిగా భరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర కోశాధికారి బైరగాని శ్రీనివాసరావు, సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు చనుమోలు సైదులు, రాష్ట్ర కమిటీ సభ్యులు ములకా శివసాంబిరెడ్డి, మాదు నాగేశ్వరరావు, సంఘ కృష్ణాజిల్లా అధ్యక్షులు కె.శివనాగేంద్రం, గుంటూరు జిల్లా నాయకులు ఎం.నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందిస్తున్న కౌలు రైతు, రైతు సంఘాల నేతలు

తుపాను బాధిత రైతులను ఆదుకోవాలి

సంచులు సమకూర్చి కాటా వేసిన వెంటనే ధాన్యాన్ని తరలించాలని అన్నారున. ధాన్యం అమ్మిన వారం రోజుల్లోగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలన్నారు. ఈ పర్యటనలో సిపిఎం జిల్లా నాయకులు బి.సుబ్రహ్మణ్యం, సిహెచ్.రాజేష్, సిహెచ్.జయరావు తదితరులు పాల్గొని పంటలను పరిశీలించారు.

నష్టపరిహారం ఇప్పించండి

దిగుబడి కూడా తగ్గిపోయిందన్నారు. ఈ విషయాన్ని విత్తన కంపెనీల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదన్నారు. ఒక్కో రైతు ఎకరానికి రూ.1.80 లక్షలు పెట్టుబడి పెట్టి నష్టపోయారని తెలిపారు. గంపలగూడెం తహశీల్దారుకు 15 రోజుల క్రితం 'స్పందన'లో లిఖితపూర్వకంగా అర్జీ ఇచ్చినా చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. కల్తీ విత్తనాలతో నష్టపోయిన పంటను పరిశీలించి బాధిత రైతులకు తగిన నష్టపరిహారం ఇప్పించాలని కోరారు.

సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘం మద్దతు

నకిలీ మిర్చి విత్తన బాధిత రైతుల ఆందోళనకు సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘం సంఘీభావం తెలిపాయి. ఈసందర్భంగా సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్ మాట్లాడుతూ నష్టపోయిన జింకలపాలెం మిర్చి రైతులకు ప్రభుత్వం తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గతంలోనూ ఇదేవిధంగా రైతులు నకిలీ విత్తనాలతో నష్టపోయారని గుర్తుచేశారు.

పరిహారం ఇప్పించడానికి చర్యలు : కలెక్టర్ ఎస్.డిల్లీరావు

కలెక్టర్ డిల్లీరావు స్పందిస్తూ జిల్లా వ్యవసాయాధికారి (జెడి) విజయభారతి నేతృత్వంలో వ్యవసాయ శాస్త్రవేత్తలను జింకలపాలెం పంపుతామని, తగిన పరిహారం ఇప్పించడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గువ్వల సీతారామిరెడ్డి, బాధిత రైతులు మౌలాలి, చిన ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

చీరలు సేకరణకు హక్కుదారుల ఎంపిక

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : రామవరప్పాడులోని శ్రీ వెంకమ్మ పేరంటాలు అమ్మవారి దేవస్థానంలో భక్తులు అమ్మ వారికి సమర్పించి వదిలేసిన చీరలు, రవికల సేకరణకు హక్కుదారులను నియమించారు. ఆలయ ఆవరణలో సోమవారం ఎంపిక కార్యక్రమం జరిగింది. ప్రోగుచేసుకునే లైసెన్స్ హక్కునకు ఏడాది కాలపరిమితికి రూ.6.30 లక్షలకు హెచ్చు పాట సిహెచ్.మహేష్ సాయి అనే వ్యక్తి పాడుకున్నారు. రెండో సంవత్సరానికిగాను రూ.6.93 లక్షలు చెల్లించేలా నిర్ణయించారు. శ్రీ దాసాంజనేయ స్వామి వారి దేవస్థానం ఇఓ భవానీ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ధర్మకర్తల మండలి అధ్యక్షులు బోయిన బాను ప్రదీప్, సభ్యులు దొండపాటి అచ్యుతరావు, చాగంటిపాటి పద్మావతి, నూకల పుల్లయ్య, మెండే వరలక్ష్మి పాల్గొన్నారు.

IN THE COURT OF THE XVI ADDL. DISTRICT JUDGE: NANDIGAMA
I.P.No.29/2021

Between:
Shriram Transport Finance Co. Ltd,
Vizag Branch ...Petitioner.
And
Subhash Projects Ltd. And others
...Respondents.
To
1.Subhash Projects Ltd.,rep.by
Thalaga Dadeevi Subrahmanya Sastri,
S/o.Satyanarayana Murthy,
H.No.7-24-12/1, Beach Road,
Mourya Manasa Apartment, Beside Navy Musuem, Kirlampudi lay-out,
Visakhapatnam.

Notice is here by given under section 19(2) of the provincial insolvency act, that the petitioner has applied to this court praying to adjudge respondent as insolvent and that the said petition stands posted to for hearing 14.12.2022
Hearing dt.14.12.2022

T.v.v.s.sarma,
Advocate,
Nandigama.

IN THE COURT OF THE XVI ADDL. DISTRICT JUDGE: NANDIGAMA.
E.O.No.531/2010, in A.O.P.No.3/2015

Between:
Shriram City Union Finance Co.,Ltd.
Jaggaiahpet Branch ...DHR.
And
Ch.Jayaram and others ...JDRS.
To
1.Ch.Jayaram , Door No.4-326,
Sbi Back Side, Jaggaiahpet -521185.
2. Ch.Naga Malleswari, w/o.jayaram,
Door No.4-326, Sbi Back Side,
Jaggaiahpet -521185.

(వ్యాజ్యములో డిక్రీ అస్సైన్ చేయుటవలన తనకు ట్రాన్సుఫరు చేయబడినదని చెప్పుట) దానిని అమలు నెరవేర్చుడమునకు యీ కోర్టు కు మనవి చేసుకొని వుండేటందున డిక్రీని అమలు నెరవేర్చుడమునకు యెందు నిమిత్తం వుత్తర్వులు యివ్వ కూడదో మీకు తెలియజేయుటకు 15-12-2022వ తేదీ ఉదయం గం.10.30.ని.లకు యీ కోర్టు ఎదుట హాజరు కావలసినదిగా తెలియజేయటమైనది.

T.v.v.s.sarma,
Advocate,
Nandigama.

మహారాజశ్రీ గన్నవరం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ.163/2021 ఇన్ ఓ.యస్.18/2021
మరియు
ఓ.యస్.18/2021

బిట్వీన్:
నాళం వెంకట ఆళ్వారు తండ్రి, వెంకటేశ్వర్లు,
హిందువు, వయస్సు 52 సం॥లు, బిజినెస్,
కెనాల్ రోడ్, విజయవాడ-1
...పిటీషనర్/ప్లెయింటిఫ్
వర్సెస్
పట్టెల పార్వతమ్మ అండ్ 3 అదర్స్
(4) శ్రీమతి కమ్మిల సంధ్య భర్త. కిషోర్, తండ్రి శ్రీనివాసరావు, హిందువు, వయస్సు 34 సం॥రాలు, ఆస్తులు, గృహిణి, రెసిడెన్సి ఫ్లాట్ నెం.3బి1, కెజిబి దునియా అపార్టుమెంట్సు, గుప్తా కళ్యాణ మండపం దగ్గర, మునిసిపల్ పంప్లాయిస్ కాలనీ, విజయవాడ-10. ...రెస్పాండెంట్స్/డిఫెండెంట్స్

పై నెంబర్ పిటీషన్ మరియు దావాలో 4వ రెస్పాండెంటు/డిఫెండెంటు యొక్క హాజరు నిమిత్తము ది.23-12-2022 న మహారాజశ్రీ కోర్టు వారు వాయిదా వేసియున్నారు. కావున సదరు తేదీన 4వ రెస్పాండెంటు/4వ డిఫెండెంటు పైన ఉదహరించిన కోర్టులో ఉదయం 10-00గం॥లకు మీరు స్వయముగా గాని లేదా మీ లాయరు గారి ద్వారా హాజరై మీ ఆక్షేపణలు తెలుపగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.
వాయిదా తేది:23-12-2022

యస్.హెచ్.ఎన్.వి.విజయలక్ష్మి,
పి.శేషు మోహన్,
యస్.గీతాదేవి,
అడ్వకేట్స్, విజయవాడ,
సెల్:9247959826.

మహారాజశ్రీ ప॥గో॥జిల్లా ఏలూరు జిల్లా 1వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

O.P. No. 244/2018

Between:
జంగం మేరీ @ మరియమ్మ, వగైరా
-పిటీషనర్లు
Vs
కంచి వేంకట నరసయ్య, వగైరా
-రెస్పాండెంట్లు
To:
R-1: కంచి వేంకట నరసయ్య, S/o. సత్యనారాయణ, AP 16 TC 2358, లారీ డ్రైవరు - కమ్ - ఓనరు, తాడిగడప, విజయవాడ.

పై నంబరు గ్రంధములో మీరు పై కోర్టులో ది. 06-01-2023వ తేదీన ఉదయం 10.30 గం॥లకు ప్రత్యక్షంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలయునని, లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

ఏలూరు తుకారాం
అడ్వకేటు, ఏలూరు
సెల్: 9440188764

ఆధునిక పరిజ్ఞానంతో రీ సర్వే : కలెక్టర్

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : భూములను అధునాతన సాంకేతిక టెక్నాలజీతో పారదర్శకంగా సర్వే చేసి భూ సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా అన్నారు.సోమావారం జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్ లో వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకం, ప్యూరిఫికేషన్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ (పిఓఎల్ఆర్)పై జిల్లాలోని తహసీల్దార్ లు, డిప్యూటీ తహసీల్దార్ లు, రెవిన్యూ సిబ్బందితో జిల్లా కలెక్టర్ వర్క్ షాప్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, వందేళ్ల తర్వాత గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వ్యవసాయ గ్రామ కంఠం, స్థిరాస్తుల సర్వే నిర్వహిస్తున్న నేపథ్యంలో వివాదాలకు స్వస్తి పలికేందుకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. బ్రిటీష్ ప్రభుత్వ హయాం నుంచి మొన్నటి వరకూ గొలుసులతో సర్వే చేసేవారని అందువల్ల ఎకరానికి కొన్ని అడుగులు, కొన్ని గజాలు తేడా వచ్చేదన్నారు. అధికారికం గానే కొంత అటూ ఇటూగా అనుమతించే వారన్నారు. దీంతో ఎప్పుడైనా క్రయ విక్రయాలు జరిగినప్పుడు హద్దుల విషయంలో అక్కడక్కడ గొడవలు చోటు చేసుకునేవన్నారు. ప్రస్తుతం జరుగుతున్న రీ సర్వే అనంతరం ఇకపై ఇలాంటి గొడవలకు తావే ఉండదని కలెక్టర్ రంజిత్ బాషా అన్నారు. ఈ వర్క్ షాప్ లో జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, జిల్లా రెవిన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు, ముడా వైస్ ఛాన్సలర్ నారాయణరెడ్డి, మచిలీపట్నం, గుడివాడ ఆర్డీవోలు ఐ. కిషోర్, పద్మావతిలు, జిల్లా పంచాయతీ అధికారి నాగేశ్వర్ నాయక్, ల్యాండ్ అండ్ సర్వే ఏడి ఎస్. గోపాల రాజా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా

తుపాను బాధిత రైతులను ఆదుకోవాలి

- **పలుచోట్ల నీట మునిగిన పంటలు పరిశీలించిన నాయకులు, అధికారులు**

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండలం లో మండూస్ తుపాన్ వలన భారీ వర్షం కురవడంతో నీట మునిగిన పంట పొలాలను కౌలు రైతు సంఘం నాయకులు వాకా రామచంద్రరావు రైతులతో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వాకా రాంచంద్రరావు మాట్లాడుతూ తుఫాను వల్ల పంటలు మునిగిపోయి రైతులు దిక్కు తోచని పరిస్థితి లో ఉన్నారన్నారు. మండలంలో 19,870 ఎకరాలు సాగు విస్తీర్ణం ఉండగా 50 శాతం పనాల మీద, కోత కోయకుండా, పూర్తిగా నష్ట పోయారని కొత్తపల్లి గ్రామంలో సుమారు 800ఎకరాలు సాగు విస్తీర్ణం ఉండగా 600 ఎకరాలు కోసి పనాల మీద ఉన్నదన్నారు. యుద్ధ ప్రతిపదికన ఎన్యూమరేట్ చేయాలనీ, వెంటనే ఎకరానికి 10,000 నష్ట పరిహారం ఇవ్వాలని, సబ్సిడీ పై మినుములు, పెసల విత్తనాలు సప్లై చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేడంకి వెంకటేశ్వరావు, రైతులు తలశిల వెంకటస్వామి చాదరి, కొల్లూరి సతీష్, కొడాలి శ్రీనివాసరావు, అయోధ్య నాగేశ్వరావు, మేడంకి ఆదాము, మేడంకి బాబురావు, పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మోపిదేవి :** మండల పరిధిలోని మేరకనపల్లి శివారు చిరువోలు గ్రామం వద్ద వర్షాలకు తడిసిన పంటలను సిపిఎం నాయకులు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం నారాయణరావు మాట్లాడుతూ మాండూస్ తుఫాన్ తో గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వరి పనలు నిరంతరయంగా తడుస్తున్నాయని అన్నారు. వరి కోతలు కోసిన రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, మినుము, పెసర, విత్తనాలు పూర్తిగా వర్షానికి దెబ్బతిన్నాయని మళ్ళీ చల్లుకోవడానికి విత్తనాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి యుద్ధ ప్రాతిపదికన రైతులకు అవసరమైన మినుము, పెసర విత్తనాలను రైతులకు ఉచితంగా పంపిణీ చేయాలని, వరి పనలు తడిసి రంగు మారుతున్న ధాన్యాన్ని ప్రభుత్వమే షరతులు సడలించి పూర్తిస్థాయిలో ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు. మోపిదేవి మండల సిపిఎం కార్యదర్శి బండి ఆదిశేషు, రైతులు నేరుసు వెంకటేశ్వరరావు, కొలుసు నరసింహారావు, కర్రా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

అలాగే తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ ఆధ్వర్యంలో మోపిదేవి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మండల పరిధిలోని పెదకళ్ళేపల్లి, వెంకటాపురం, అన్నవరం గ్రామాల్లో వరి పంటను పరిశీలించి తహసీల్దార్ నవీన్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్ రామ్ మాట్లాడుతూ మాండూస్ తుఫాన్‌తో నష్టపోతున్న వరి పంట వేసిన రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు నడకుది టి జనార్ధన రావు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు కడవకొల్లు సీతారామాంజనేయులు, సి డి సి అధ్యక్షులు రావి నాగేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఆరజా సాంబశివరావు, అరజా కష్ణ కాంత్, రైతులు పాల్గొన్నారు

నష్టపరిహారం అందించాలి : రైతు సంఘం

ప్రజాశక్తి-కోడూరు : తుఫాను నేపథ్యంలో నష్టపోయిన రైతులకు రూ.20,000 నష్టపరిహారం అందజేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు ఆవుల బసవయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మాండోస్ తుఫానుతో అపరాలకు కూడా బాగా నష్టం వాటిలిందని, రైతులకు మినుములను సబ్సిడీపై ఉచితంగా అందజేయాలని కోరారు. రైతు సంఘం కోడూరు మండల అధ్యక్షులు జొన్నలగడ్డ రాజగోపాలరావు పాల్గొన్నారు.

అలాగే తుఫాను నేపథ్యంలో ముంపునకు గురైన వరి పొలాలను జనసేన పార్టీ నాయకులు సోమవారం పరిశీలించి రైతులను ఆదుకోవాలని తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ మండల అధ్యక్షులు మర్రే గంగయ్య మాట్లాడుతూ తుఫాన్ కు కోడూరు మండలంలో రైతులు తీవ్రంగా నష్టపోయారు అని ప్రభుత్వం వెంటనే వారికి నష్టపరిహారం అందజేయాలన్నారు. జనసేన పార్టీ నాయకులు ఉల్లి శేషగిరి, బడే వెంకటేశ్వరావు, మెడ పిచ్చయ్య, కోట రాంబాబు, మరియు పలువురు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అలాగే మాండోస్ తుఫాను వలన దెబ్బతిన్న వరి పొలాలను కోడూరు మండలం ఎంపిపి కొండవీటి వెంకట కుమారి, జడ్పిటిసి యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ స్థానిక వ్యవసాయ అధికారులతో కలిసి సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ దెబ్బతిన్న వరి పొలాల రైతులు వెంటనే పొలాల్లో ఉన్న నీటిని బయటికి పంపి వేసి ఉప్పు ద్రావణాన్ని పిచికారి చేయాలన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రైతు భాగం కార్యదర్శి కొండవీటి వెంకటనారాయణరావు, తోట దామోదర్, వ్యవసాయ శాఖ అధికారి నందం భాను ప్రకాష్, అసిస్టెంట్ వ్యవసాయ శాఖ అధికారి సురేష్ వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** తడిసిన దాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని స్థానిక శాససభ్యులు సింహాద్రి రమేష్ బాబు రైతులకు భరోసా ఇచ్చారు. చల్లపల్లి మండలం మాజేరు, ఘంటసాల మండలం లంకపల్లి గ్రామాలల్లో ఆదివారం విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిశీలకులు, జిల్లా ప్రధాన కార్యదర్శి కడవకొల్లు నరసింహారావు తో కలిసి పర్యటించి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాండోస్ తుఫాన్ కారణంగా కురిసిన వర్షాలకు పంటలకు నష్టం వాటిల్లి, రైతులు తీవ్రంగా


ఘంటసాలలో వరిని పరిశీలిస్తున్న కౌలు రైతు సంఘం నాయకులు

నష్టపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షానికి తడిసిన ధాన్యాన్ని గిట్టుబాటు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులకు భరోసా కల్పించారు. రైతులు మిషన్లతో హడావిడిగా వరి కోతలు కోసిన తడి ధాన్యం కూడా మొత్తం ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని తెలిపారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తామని అన్నారు. ఈ పర్యటనలో పలువురు వైసీపీ నేతలు పాల్గొన్నారు.


తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి : టిడిపి

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్ : తుఫాన్ కారణంగా తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కష్ణారావు డిమాండ్ చేశారు. బాపులపాడు మండలం కానుమోలు గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి గుండపనేని ఉమా వరప్రసాద్, కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చెన్నుబోయిన శివయ్య, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు తదితరులు తుఫాన్ దాటికి తడిసిన పనలను, రంగు మారిన ధాన్యాన్ని రైతులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రైతు నేతలు మజ్జిగ నాగరాజు, కొండపల్లి వెంకటేశ్వరరావు, స్థానిక రైతులు వక్కలగడ్డ చంద్రశేఖర్, అట్లూరి సుబ్బారావు, చెన్నుబోయిన మల్లికార్జునరావు, జువ్వాల ప్రసాద్, కూరపాటి జోజి తదితరులు పాల్గొన్నారు.

మొలకలొచ్చిన ధాన్యం కంకులు

ప్రజాశక్తి-మొవ్వ మొవ్వ మండలంలో తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో దెబ్బతిన్న పంటపొలాలను ఏపి కాంగ్రెస్ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనీయర్ నేతలు సుంకర పద్మశ్రీ, నరహరశెట్టి నరసింహారావు , ధనేకుల మురళీ , తాంతీయకుమారి, నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.


మొవ్వలో వరిపంట పరిశీలిస్తున్న రుద్రరాజు


చల్లపల్లిలో పంటలు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రమేష్‌బాబు



'స్పందన' సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత : ఎస్‌పి

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : ప్రథమ ప్రాధా న్యత వహించి స్పందన ఫిర్యాదుదారుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా ఎస్పి పి జాషువా అన్నారు. ప్రజాసమస్యల పరిష్కార వేదికగా నిర్వహించే స్పందన కార్యక్రమాన్ని సోమవారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాల యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలమూలల నుండి వచ్చిన ప్రజల బాధలు, సమస్యలను ఎస్పీ స్వయంగా తెలుసుకున్నారు. సానుకూలంగా స్పందించిన ఎస్పి చట్టపరిధిలో విచారణ జరిపి పరిష్కారం అందిస్తామని హామీ ఇచ్చారు.

స్పందనలో అందిన ఫిర్యాదులు: పెనమలూరు నివాసి వంశి డిగ్రీ పూర్తి చేసుకుని ఉద్యోగ అన్వేషణలో ఉండగా తన స్నేహితుడు ప్రభుత్వ ఫార్మాకంపెనీలో ఉద్యోగం ఇప్పిస్తామని రూ 5 లక్షలు వసూలు చేశాడని ఇప్పుడు ఉద్యోగం ఊసే ఎత్తకుండా కాలయాపన చేస్తున్నాడని న్యాయం చేయమని ఫిర్యాదు చేశాడు. అలాగే గూడూరు వీరయ్య అనే వద్ధుడు తన ఇద్దరు కుమారులకు ఉన్న అస్తి అంత సమానంగా పంపిణీ చేశాడు. అయితే తన జీవనాధారం కోసం ఉంచుకున్న వ్యవసాయ భూమిని కూడా ఇచ్చేయాలని కుమారులు వేధిస్తున్నారని న్యాయం చేయమని ఫిర్యాదు చేశారు. పమిడిముక్కల నుండి మానస అనే వివాహిత తన భర్త అత్తామామలు అదనపు కట్నం కోసం తీవ్ర వేధింపులకు గురి చేస్తున్నారని న్యాయం చేయమని ఫిర్యాదులో పేర్కొంది.

అవనిగడ్డ సబ్ జైలు తనిఖీ

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ సబ్ జైల్ ను ఆ శాఖ డిఐజి డాక్టర్ ఎం వరప్రసాద్ తనిఖీ చేశారు వార్షిక తనిఖీల్లో భాగంగా సోమవారం జిల్లా జైలు శాఖ అధికారి ఎండి ఇర్ఫాన్ తో కలిసి సబ్ జైలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఐజి ఖైదీలకు సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఆహారం విషయంలో ఎలా ఉంటున్నది ఆరోగ్య సమస్యలు వైద్యం ఎలా అందుతున్నది అనే విషయాలు ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవనిగడ్డ సబ్ జైలులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సబ్ జైలు అధికారి కుశ కుమార్, హెడ్ వార్డర్ పెద్దిరాజులు పాల్గొన్నారు.

రైలు పేటలో 'ఇదేం ఖర్మ గుడివాడకు'

ప్రజాశక్తి-గుడివాడ : ప్రజలను మోసం చేస్తున్న కొడాలి నానికి బుద్ధి చేపేందుకు సిద్దంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం స్థానిక రైలేపేటలో ఇదేం ఖర్మ మన గుడివాడకు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా వార్డు మహిళాలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షనాయకుడిగా గుడివాడ పర్యటనకు వచ్చినప్పుడు టిడ్కో గృహాలకు ఎవరు డబ్బు చెల్లించవద్దని, అధికారంలోకి వస్తే ఉచితంగానే టిడ్కో గృహాలు ఇస్తామని చెప్పి మాట తప్పారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంచర్ల సుధాకర్, కాశీ, జబీన్, కోటి, ముళ్ళపూడి రమేష్ పాల్గొన్నారు.


గుడివాడలో పాల్గొన్న రావి

ప్రజాశక్తి-బంటుమిల్లి : ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా బంటుమిల్లి మండలంలో పెడన నియోజక వర్గ టీడీపీ ఇంఛార్జి కాగిత కష్ణప్రసాద్ సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. మండల పార్టీ అధ్యక్షుడు కూనపు రెడ్డి వీరబాబు, ప్రధాన కార్యదర్శి బొర్రా కాశీ, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎండీ నూర్, ప్రధాన కార్యదర్శి బొర్రా కన్నబాబు, పార్లమెంట్ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి అంగర రంగనాథ్, పార్లమెంట్ వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు ఇల్లురి లీలాకష్ణ తదితరులు పాల్గొన్నారు

పాఠశాల స్థాయిలోనే పర్యావరణ శాస్త్రాన్ని బోధించాలి

ధర్మవన నేచర్ ఆర్క్ వ్యవస్థాపకులు ఫ్రెడ్రిక్ విలియం

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: ఇతర పాఠ్యాంశాల మాదిరిగానే పర్యావరణ శాస్త్రాన్ని పాఠశాల స్థాయి నుంచే చిన్నారులకు నేర్పవలసిన తరుణం ఆసన్నమైందని ధర్మవన నేచర్ ఆర్క్ వ్యవస్థాపకులు ఫ్రెడ్రిక్ విలియం డుర్ అన్నారు. పర్యావరణాన్ని కాపాడుకునే క్రమంలో ఈ అంశం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుందన్నారు. జీవ వైవిధ్య పరిరక్షణ , పర్యావరణ పర్యాటకం అనే అంశంపై ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్, మాలక్ష్మి గ్రూపు సంయుక్త నిర్వహణలో యార్లగడ్డ శ్రీరాములు 19వ ధార్మిక ఉపన్యాసం విజయవాడ నోవాటెల్‌లో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కీలకోపన్యాసం చేసిన ఫ్రెడ్రిక్ విలియం మాట్లాడుతూ పర్యావరణంతో ఎటువంటి సయోధ్యను కలిగి ఉండాలన్న విషయం నిత్యం చర్యనీయంశం కావాలని, అది విద్యావ్యవస్థలో అంతర్భాగంగా ఉన్నప్పుడే సాధ్యం అవుతుందన్నారు. పర్యావరణ సమతౌల్యత పరంగా ఇప్పటికే అపారనష్టం జరిగిందని, ఇప్పటికైనా దానిని సరిదిద్దకపోతే భావి తరాలు శూన్యం అవుతాయని స్పష్టం చేసారు. మాలక్ష్మి గ్రూపు వ్యవస్థాపకులు యార్లగడ్డ హరిశ్చంద్ర ప్రసాద్ మాట్లాడుతూ వాతావరణ సమతుల్యత కోసం మొక్కల పెంపకం ఒక్కటే పరిష్కారమన్నారు. భవిష్యత్తు అవసరాల కోసం మంచి మూలాలు, సుదీర్ఘ జీవిత కాలం కలిగిన మొక్కల నుండి విత్తన సేకరణ జరగాలన్నారు. హైబ్రీడ్ విధానాలను కాదనలేనప్పటికీ విత్తన పరిరక్షణలో సాంప్రదాయకతను కాపాడుకోవలసి ఉందన్నారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి, ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ ఛైర్మన్ ఆచార్య హేమచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సమాజానికి ఉపయోగపడేలా యార్లగడ్డ శ్రీరాములు పేరిట మాలక్ష్మి గ్రూపు ధార్మిక ఉపన్యాసం నిర్వహించటం స్ఫూర్తిదాయకమన్నారు. ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ సివి శ్రీరామ్ మాట్లాడుతూ ఉపన్యాసాలకే పరిమితం కాకుండా మాలక్ష్మి గ్రూపు జీవవైవిధ్యం కోసం ప్రత్యేక శ్రమ తీసుకోవటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లీచ్ ఇండియా ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ యార్లగడ్డ తేజశ్వని, విజయవాడ మాజీ మేయర్ జంధ్యాల శంకర్, మాలక్ష్మి గ్రూపు సిఇఓ మండవ సందీప్, ధర్మవన నేచర్ ఆర్క్ వనం సిఇఓ శారద, ఫ్లీచ్ ఇండియా సిఇఓ ఈమని శివనాగిరెడ్డి, ఆలపాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.





దళితుల భూములను రక్షించాలని సిపిఎం వినతి

ప్రజాశక్తి-మైలవరం: మైలవరంలోని చిన్న హరిజనవాడ ఎస్సీలకు చెందిన అసైన్డ్ భూములకు రక్షణ కల్పించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ ఢిల్లీరావుకు వినతిపత్రం అందజేశారు. మైలవరం రెవెన్యూ పరిధిలోని 321-1,321/9, సర్వే నెంబర్లలో సుమారు 30 ఎకరాలు అసైన్డ్ భూవిదుందని, ఆ భూమిని చిన్న హరిజనవాడ దళితులు 1977 నుండి సాగు చేసుకుంటున్నారని తెలిపారు. కొందరు ఎన్నారైలు, భూస్వాములు దళితులను బెదిరించి భూముల్లోకి వెళ్లనీయకుండా అడ్డుకుంటున్నారన్నారు. దీనిపై కలెక్టర్ మాట్లాడుతూ పేదలకు అసైన్డ్ చేసిన భూమిని ఎవరైనా కొనుగోలు చేసినా, ఆక్రమించుకున్నా వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం యన్టీఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ, కార్యదర్శి వర్గ సభ్యులు కోట కళ్యాణ్, నాయకులు ఆర్ రమేష్, సిహెచ్ సుధాకర్, భూ పోరాట కమిటీ సభ్యులు ఎస్ రమేష్, టి అబ్రహం, కె సురేంద్ర, వి బేబీ తదితరులు పాల్గొన్నారు.

నాలుగు కొత్త రంగుల్లో ఐకానిక్ వెస్పా

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఐకానిక్ వెస్పా స్పోర్టీ సరికొత్తగా నాలుగు కొత్త రంగుల్లో వెస్పాను మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు సంస్థ ఛైర్మన్ డి.గ్రాఫీ ఒక ప్రకటనలో తెలిపారు. ఎప్పటికపుడు నూతన టెక్నాలజీతో ద్విచక్ర వాహనాలను అందించడంలో వెస్పా ముందుంటుందని తెలిపారు. ఇందులో భాగంగానే మిడ్‌నైట్ డెస్టర్, టుస్కానీ సన్‌సెట్, సన్నీ ఎస్కేడ్‌తో పాటు వెస్పా ఎక్సెల్ స్పోర్ట్స్ వాహనాన్ని కూడా పరిచయం చేసినట్లు తెలిపారు. యువతను ఆకట్టుకునే విధంగా మంచి రంగులతో వాహనాలను అందించినట్లు తెలిపారు. రానున్న కాలంలో మరింత ఆకర్షణీయంగా వాహనాలను మార్కెట్లోకి తీసుకురానున్నట్లు తెలియచేశారు.

'డప్పులు, గజ్జెలు పంపిణీ చేయాలి'

ప్రజాశక్తి-వత్సవాయి: డప్పు కళాకారులకు డప్పులు, గజ్జెలు, డ్రస్సులు ఇవ్వాలని ఎపి డప్పు కళాకారుల సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఎం.కుటుంబరావు డిమాండ్ చేశారు. సోమవారం తాసిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళనలో భాగంగా ఎంపీడీవో, ఎమ్మార్వోకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబరావు మాట్లాడుతూ మండలంలోని డప్పు కళాకారులకు రెండు సంవత్సరాల నుంచి డప్పులు, గజ్జెలు, డ్రస్సులు పంపిణీ చేయకుండా మండల పరిషత్ కార్యాలయంలో ఉన్నాయని, అధికారులకు గతంలో ఎన్నోసార్లు అర్జీలు సమర్పించినా స్పందించడంలేదని అన్నారు. దీనిపై ఎంపీడీవో ఎస్‌వి ప్రసాద్ మాట్లాడుతూ వారం రోజుల్లో గ్రామ సచివాలయాల ద్వారా గ్రామాల వారిగా అర్హులందరికీ అందిస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో డప్పు కళాకారుల సంఘం మండల అధ్యక్షులు గుడేటి ఆధం, సిఐటియు మండల కార్యదర్శి బి రాము, డప్పు కళాకారులు నాగేశ్వరరావు, బెంజిమెన్, వెంకటరత్నం, రాములు, యేసు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.





కృష్ణా వర్సిటీ ఆర్చరీ పోటీల విజేతలు వీరే...

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: కృష్ణా విశ్వవిద్యాలయంలో అంతర కళాశాలల ఆర్చరీ పోటీలు నగరంలోని శాతవాహన కళాశాల ఆధ్వర్యంలో సోమవారం జరిగాయి. పోటీలు కృష్ణాజిల్లా ఆర్చరీ అసోసియేషన్ నిర్వహణలో జరిగాయి. ఈ పోటీలు ఇండియన్ రౌండ్, కాంపౌండ్ రౌండ్ నందు జరిగాయి. ఇండియన్ రౌండ్ విభాగంలో వి.విజయ్ (వికాస్ కళాశాల), అజయ్‌బాబు (డిఆర్ఎం కళాశాల), ఎం.గాంధీ (సిద్దార్ధ కళాశాల) వరుసగా మొదటి మూడు స్థానాలు సాధించారు. అలాగే కాంపౌండ్ రౌండ్ పురుషుల విభాగంలో మనోజ్‌కుమార్ (ఎస్ఆర్ఆర్ కళాశాల), కె.వెంకటాద్రి (పిబి సిద్దార్ధ కళాశాల) ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు. మహిళల విభాగంలో కె.జ్యోత్స్న (ఎస్ఆర్ఆర్ కళాశాల) ప్రథమ స్థానం సాధించినట్లు తెలిపారు. పోటీల నిర్వహణలో ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్షులు చెరుకూరి సత్యనారాయణ, సెలక్షన్ కమిటీ సభ్యులు డాక్టర్ ఎం.కోటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ కె.శంకరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ బి.సి.హెచ్.సంగీతరావు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో ఎన్ఆర్ విద్యార్థులకు పతకాలు

విజయవాడ: గుంటూరులోని ఎన్టీఆర్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం జరిగిన మాస్టర్ ఏషియన్ మెమోరియల్ ఓపెన్-2022 ఫస్ట్ ఇంటర్నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో ఎన్ఆర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ పోరంకి బాలుర జట్టు ఉత్తమ ప్రతిభను కనబరిచి బంగారం, వెండి పతకాలను సాధించారు. ఎనిమిదో తరగతి విద్యార్థి జరుగు మోహనరాజు బంగారు పతకం, ఏడవ తరగతి విద్యార్థి కుప్పిలి హేమచరణ్‌కు వెండి పతకం సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను స్కూల్ ప్రిన్సిపల్ ఆర్.ఎస్.ఎన్.ప్రసాద్, హిందీ మహా



విద్యాలయ ప్రిన్సిపల్ కె.పూర్ణచంద్రరావు అభినందించారు.

టిటి పోటీల్లో సిద్ధార్ధ విద్యార్థులకు పతకాలు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ఈ నెల 9 నుండి 11వ తేదీ వరకు హైదరాబాద్‌లో జరిగిన సౌత్‌జోన్ టేబుల్ టెన్నిస్ పోటీలలో నగరంలోని వీరమాచనేని పద్దయ్య సిద్దార్ధ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనపరచారని స్కూల్ ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. అండర్ -14 వ్యక్తిగత విభాగంలో ఆరవ తరగతి విద్యార్థి పి.ధృతి మూడవ స్థానం సాధించగా మూడవ తరగతి విద్యార్థిని మనస్వి, ఆరవ తరగతి విద్యార్థిని పి.దృతి, డి.వి.ఎన్.ఎస్. ప్రీతిక రెండవ స్థానం సాధించినట్లు తెలిపారు. తమ పాఠశాల చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులు వివిధ క్రీడాంశాలలో ప్రతిభ కనపరుస్తున్నారని తెలిపారు.



కృష్ణా యువజనోత్సవాల్లో పిబి సిద్ధార్థ ప్రతిభ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: కష్ణా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో డిసెంబర్ 9, 10 తేదీల్లో కష్ణా తరంగ్-2022 పేరుతో నిర్వహించిన అంతర్ కళాశాలల యువజనోత్సవాల్లో పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విద్యార్థులు ఓవరాల్ ఛాంపియన్‌షిప్ సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్ తెలియజేశారు. ఈ పోటీలలో భాగంగా సాంస్కృతిక, సాహిత్య, రంగస్థల, లలిత కళలకు సంబంధించిన 27 అంశాలలో పోటీలు నిర్వహించగా మొత్తం 23 పోటీలలో తమ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు బహుమతులు సాధించినట్లు కళాశాల డైరెక్టర్ వేమూరి బాబురావు వెల్లడించారు.



కర్నాటిక్/ హిందూస్థానీ గాత్ర సంగీతం, సంప్రదాయ వాయిద్య పరికరాలు, లలిత సంగీతం, శాస్త్రీయ నత్యం, ధ్వన్యనుకరణ(మిమిక్రీ), వ్యంగ్య చిత్రాలు, ప్రహేళిక (క్విజ్), భారతీయ బందగానం, జానపద వాద్య పరికరాలు వంటి పది పోటీల్లో ప్రథమ బహుమతులు, పాశ్చాత్య వాద్య పరికరాలు, చిత్రలేఖనం, పోస్టర్ రూపకల్పన, మట్టితో ఆకతుల తయారీ, చర్చా వేదిక, వ్యర్థ పదార్థాలతో అందమైన ఆకతుల రూపకల్పన, మూకాభినయం, లఘు నాటిక, పాశ్చాత్య బందగానం వంటి 9 పోటీల్లో ద్వితీయ బహుమతులు, కొలేజ్, ముగ్గుల పోటీలు, మెహేంది, నాటకం పోటీలలో తతీయ బహుమతి సాధించినట్లు వెల్లడించారు. వరుసగా నాలుగో సంవత్సరం కష్ణా తరంగ్ ఓవరాల్ ఛాంపియన్షిప్ సాధించటం తమ కళాశాలకు గర్వకారణమని సిద్ధార్థ అకాడమీ కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు, సహకార్యదర్శి నిమ్మగడ్డ లలిత ప్రసాద్, కళాశాల కన్వీనర్ సూరెడ్డి వెంకటేశ్వరరావు కొనియాడారు. ఈ ప్రతిష్టాత్మక విజయం వెనుక తమ కళాశాల సాంస్కృతిక విభాగం అధ్యాపకులు డాక్టర్ బి జయప్రకాష్, కే శివరంజని, జి నాగశశాంక, సాహిత్య విభాగం అధ్యాపకులు డాక్టర్ శాంత్ కుమారి, ఏ కవిత, ఎస్ కనకదుర్గల కృషిని కళాశాల డీన్ ప్రొఫెసర్ రాజేష్ జంపాల అభినందించారు.